నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
28 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



12 లో...

## కనిగిరి అభివృద్ధి కోసం ఉగ్రకు అండగా నిలవాలి: ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి




హైదరబాదులోని వివిధ రంగాలకు చెందిన వృత్తినిపుణులతో ఒంగోలు కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక తెదేపా నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శిద్ధా ఇంట్లోకి అగంతకులు

- అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడ్డ ఇద్దరు దుండగులు
- వాచ్‌మెన్‌పై మెరుపుదాడి, అలర్ట్ అయిన గన్‌మెన్
- గోడ దూకి పరారైన ఇద్దరు అగంతకులు
- కేసు నమోదు, త్వరలోనే అగంతకులను పట్టుకుంటాం
- సిపి ఫుటేజ్‌ను పరిశీలించిన క్రైం ఏఎస్పీ శ్రీధర్ వెల్లడి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్ధా రాఘువురావు ఇంట్లోకి అర్ధరాత్రి ఇద్దరు అగంతకులు చొరబడ్డారు. చోరీకి విఫలయత్నం చేశారు. డ్యూటీలో ఉన్న వాచ్‌మెన్‌పై మెరుపు దాడికి పాల్పడ్డారు. వాచ్‌మెన్ ప్రతిఘటించడం, అక్కడ నిద్రిస్తున్న పిఎస్‌వో అలర్ట్ అవడంతో అక్కడి నుంచి దుండగులు పరారయ్యారు. వివరాల్లోకి వెళితే... ఒంగోలు మంగమూరు రోడ్డులోని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు నివాసంలో అర్ధరాత్రి 12.45 గంటల ప్రాంతంలో ఇద్దరు అగంతకులు చొరబడ్డారు. ప్రధాన గేటు ద్వారా ఇద్దరు ఇంట్లోకి ప్రవేశించారు. డ్యూటీలో ఉన్న వాచ్‌మెన్‌పై ఇద్దరు అగంతకులు మెరుపుదాడికి పాల్పడ్డారు. వాచ్‌మెన్‌పై దాడి చేసే క్రమంలో అక్కడే నిద్రిస్తున్న పిఎస్‌వో అలర్ట్ అయ్యారు. దీంతో అక్కడ నుంచి



అగంతకులు గోడ దూకి పరారయ్యారు. జరిగిన విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్రైం ఏఎస్పీ శ్రీధర్ నివాసం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. శిద్ధా రాఘవరావు కుమారుడు, టిటిడి బోర్డు సభ్యులు శిద్ధా సుధీర్ కుమార్‌ను కలసి మాట్లాడారు. అక్కడ సిసి ఫుటేజ్‌లను పరిశీలించారు. ఇద్దరు అగంతకులు ఇంట్లోకి చొరబడ్డ విధానం, వాచ్‌మెన్‌పై దాడి, పరారైన

మిగతా 3లో

# జగన్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

### చినగంజాం ప్రచారంలో కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

చినగంజాం, మేజర్‌న్యూస్: విధ్వంస అరాచకవాది జగన్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం చినగంజాం మండల కేంద్రంలో జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల శంఖారావం లో భాగంగా ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అభివృద్ధిలో



అగ్రగామిగా నిలుస్తున్న రాష్ట్రాన్ని వైసిపి అభివృద్ధిలో అధోగతి పాలు చేసి, అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత సంపాదనకే ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడన్నారు. చేతగాని పరిపాలన వల్ల రాష్ట్రం వివరంగా నష్టపోయిందన్నారు. ప్రజా కూటమి అధికారం కోసం కాదు రాష్ట్రం కోసం... బిడ్డల భవిష్యత్తు కోసం ఏకమయ్యామన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. దుర్మార్గపు

మిగతా 3లో


12 లో...

## వైకాపా మేనిఫెస్టో మరో నవ మోసాల పుట్ట: అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి

## ఆనందబాబుకు పాస్టర్ల ఆశీర్వచనాలు



వేమూరు (భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన వేమూరులో పాస్టర్ల ఆత్మీయ సమావేశం పాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి ఆత్మీయ అతిథులుగా మాజీమంత్రి నక్కా ఆనంద బాబు,బిషప్ సురేష్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాస్టర్లు మాజీ మంత్రి ఆనందబాబుకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్లు ఆనంద్, యేసు రాజు,వివిధ సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

## కంప్యూటర్ అధ్యయన బృందం పర్యటన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార నిర్వహిస్తున్న కంప్యూటరీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ బృందం భట్టిప్రోలు లో అధ్యయనం చేసింది.కంప్యూటరీ కరణలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై వారు సంఘ సిబ్బందికి,సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు జిడిసిసి బ్యాంక్ పరిధిలోని భట్టిప్రోలు,సూరేపల్లి సహకార సంఘాల నులను సందర్శించారు.ఈ సందర్భంగా డి జి ఎం. కె విజయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏ విధమైన అలసత్వమునకు తావు లేకుండా సత్వరమే సంఘాలకు సంబంధించిన వివరాలను అన్నియు తెలియజేసి,వాటిని నమోదు చేయవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్ అరుణ, సూపర్వైజర్ డి వి టి ఎస్ వి ప్రసాద్,సంఘ సీఈవోలు వేములపల్లి శ్రీనివాస్,బుర్రా శ్రీనివాసరావు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు



దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వర పురం గ్రామ మాజీ సర్పంచ్ వైకాపాను వీడి టిడిపిలో చేరారు. దర్శిలోని లక్ష్మి నివాసం వద్ద ముండ్లమూరు మండలం, ఉమామహేశ్వపురం మాజీ సర్పంచ్ వేముల శ్రీనివాసరావు వైసీపీని వీడి కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దేవినేని కోటి, రామాంజనేయులు, పారా గాలెయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కొత్త రెడ్డి పాలెం నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్త రెడ్డి పాలెంకు చెందిన పలువురు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. దర్శిలోని డాక్టర్ లక్ష్మి నివాసం వద్ద దర్శి టౌన్ కొత్తరెడ్డి పాలెంకి చెందిన వై.సుబ్బారెడ్డి వైసీపీని వీడి కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పారా గాలెయ్య, మేడగం రామిరెడ్డి, ఆవుల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన అంతం కూటమి పంతం: సలగల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అరాచక పాలన అంతం కూటమి పంతం, జగనాసుర రక్త చరిత్ర, పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం అంటూ కరపత్రిక ఆవిష్కరించారు సలగల, వేగేశన, జిల్లా పరిశీలకులు బాచిన చెంచు గరటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు. బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన పత్రిక సమావేశంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నూతన అధ్యక్షులుగా నియమితులైన సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ తన నియామకానికి కారణమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, యువ నాయకులు లోకేష్ బాబు కి, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తో పాటు ఏలూరి సాంబశివరావు కి, నక్కా ఆనందబాబు కి గొట్టి పాటి రవికుమార్ కి అనగాని సత్యప్రసాద్ కి, వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ఎం ఎం కొండయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజావ్యతిరేక, చట్టవిరుద్ధ కార్యకలా పాలతో సామాన్య బడుగు,బలహీన, మైనారటీ వర్గాల నడ్డి విరిచి, ఇసుక మాఫియా, మద్యం ఫాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి రంగంలోనూ వైసీపి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందన్నారు.ఎనిమిది లక్షల కోట్లరూపాయల దోపిడీకి పాల్పడిన వైసీపీ పై ఎన్ డి ఎ చార్జ్ షీట్ రిలీజ్ చేసిందని రాజశేఖర్ బాబు అన్నారు. అవినీతి వైసీపీని ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని ప్రజలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు మాట్లాడుతూ సలగల రాజశేఖర్ బాబు జిల్లా పార్లమెంట్ నూతన అధ్యక్షులుగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. దళితుల సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ఒక దళిత నేతను జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిన చంద్రబాబు బాబు నాయుడు గొప్ప దార్శనికులని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గడపగడపకు వెళ్లి తెలుగు దేశం విధివిధానాలను తెలియజెప్పడమే కాకుండా పార్టీ గెలుపుకి ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చెయ్యాలని పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల జిల్లా పార్లమెంట్ కి నూతన అధ్యక్షులుగా నియమితులైన సలగల రాజశేఖర్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలనా పరంగా అన్ని రంగాల్లో విఫలమైన వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా జనసేన,టీడీపీ, బీజేపీ పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పని చేసే కూటమికి ప్రతి ఒక్కరూ మద్ధతు తెలిపి ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.

## ప్రాణ రక్షణ కల్పించమని జిల్లా పోలీస్ బాస్ కి అర్జీ





బాపట్ల, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం బుల్లికురవ మండలం గంగా పాలెం గ్రామ కాపురస్తుడు బండ్లమూడి శ్రీనివాసరావు,శనివారం, ఎస్.పి కి అర్జీ ఇచ్చారు. మా స్వగ్రామం గంగా పాలెం మా పొలంలో పనిచేస్తుండగా ది.21-04-24 న మాపై దౌర్జన్యంగా బండ్లమూడి రామయ్య, బండ్లమూడి వెంకటేష్, బండ్లమూడి సుబ్బారావు, బండ్లమూడి రజిని వ్యక్తులు కత్తులు, వేట కొడవళ్ళు, గొడ్డలితో నా తల పగలగొట్టి, నా భార్య చేయి నరికి, నా కొడుకు గొంతును కత్తితో కోసి దౌర్జన్యంగా దాడి చేసి మమ్ములను చంపబోయినారు. తప్పించుకొని ఊరికి వచ్చినాము. నన్ను అక్కడ కూడా నరకపోయినారు. ఊర్లో ఉంటే చంపేస్తామని బెదిరిస్తున్నారు. మేము మార్టూరు హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాము. బుల్లి కొరవ పోలీస్ స్టేషన్లో స్టేట్మెంటు, కంప్లైంటు ఫోటోలు జత చేసి ( ది.21-04-24) న ఇచ్చినాము. ఈ గొడవ జరిగి ఆరు రోజులైనా వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు ఎస్పీ మా యందు దయ ఉంచి మాకు ప్రాణభయం ఉన్నందున, మాకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతున్నాము బండ్లమూడి శ్రీనివాసరావు, బల్లికురవ మండలం గంగా పాలెం గ్రామస్తులు అర్జీ సమర్పించారు.

## ఏబీఆర్ డిగ్రీ కాలేజ్ కు అటానమస్ హెూదా



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఢిల్లీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి అటానమస్ హెూదా లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి రవిచంద్ర కుమార్ తెలిపారు.శనివారం కళాశాలకు లభించిన హెూదాపై విలేకరులతో మాట్లాడారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలు కేంద్ర బృందం క్లుప్తంగా పరిశీలించి 2023లో న్యాక్‌లో ఏ గేడ్ హెూ దా కల్పించిందన్నారు. ప్రస్తుతం కళాశాలకు స్వ యం ప్రతిపత్తి హెూదా ఇస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. 2024 నుంచి 2034 వరకు పదేళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హెూదా కల్పించారన్నారు. కళాశాల భవనంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాబోధన అందిస్తున్న తమ కళాశాలకు, అటానమస్ హెూదాతో స్వయం గా ప్రశ్నాపత్రాలు, కొత్త పరిజ్ఞానంతో సబ్జెక్టుల్లో స్వ యంగా మార్పులు చేర్పులు చేసుకునే వెసులుబా టు ఉంటుందన్నారు. కళాశాల ల్యాబ్‌లో అన్ని వసతులు ఉంటాయ న్నారు. స్వయం ప్రతిపత్తితో అకడమిక్ సౌలభ్యం, స్థానిక అవసరాల దృష్ట్యా తామే 20% సిలబస్ మార్పునకు అవ కాశం, ప్రత్యేక పరీక్షల విభాగాన్ని ఏర్పాటు చేసుకుని స్వ యంగా పరీక్షల నిర్వహణ మెరుగైన ఫలితాలకు ఎంతో దోహదంగా ఉంటుందని తెలిపారు. కళాశాలకు 'అటా నమస్ హెూదా' రావడంపై కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్ పోలీస్ అధికారులకు సూచించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏప్రిల్ 27న శనివారం ఉదయం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ సందర్శించి తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు.బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరు గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్, ఖాజీపాలెంలోని ఎం పి యు పి స్కూల్, రైతు భరోసా కేంద్రం, కప్పలవారి పాలెం యూపీ స్కూల్, పిట్టువారిపాలెం యూపీ స్కూల్ లలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ సందర్శించి పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు గురించి, క్యూ లైన్ ల ఏర్పాటు గురించి, లైటింగ్, పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయు విధానం తదితర విషయాల గురించి పోలీస్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మే 13వ తేది జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందని, గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత పరమైన చర్యల గురించి పోలీస్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని అడిషనల్ ఎస్పీ సూచించారు.అడిషనల్ ఎస్పీ వెంట బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, చందోలు ఎస్.ఐ టి.అనిల్ కుమారు, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న అనగానిసత్యప్రసాద్

- ప్రతి గడపను తట్టీ ప్రోత్సాహిస్తున్న రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్
- ఇది కదా సేవంటే. అనే రీతిలో ప్రతి గుండె గదిలో కొలువయ్యేలా ముమ్మర ప్రచారం

రేపల్లె, మేజర్‌న్యూస్: తాగడానికి గుక్కెడు మంచి నీళ్లు లేవు పంట పొలాలకు సాగునీరు అందియ్యలేదు అరకొరగా పండించిన పంటకు గిట్టుబాటు ధరకల్పించలేదని జగన్ ప్రభుత్వం రైతులను రైతు కూలీలను దగా చేసిందని రేపల్లెఎన్ డి ఏ కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని అడవులదీవి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ కట్టకపోగా 70% పూర్తయిన పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేశారన్నారు. జగన్ పాలనలో విధ్వంశంలే తప్ప అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రంలో రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీఎక్కడ చూసినా అధ్వాన స్థితిలో ఉన్నాయని ఆయన చెప్పారు. అడవులదీవి గ్రామమంతాసుడిగాలి పర్యటన చేశారు.తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ కి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున మహిళలు పూలతో స్వాగతించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వచ్చే నెల 13వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి కనుక మీరంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిచించాలని ఆయన కోరారు. బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు అనగాన వెంట గ్రామంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్,జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, జనసేన జిల్లా నాయకులు మతిభాస్కరరావు మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాద వ్, పంతాని మురళీధర్ రావు, కొల సాని రాము, నాయుడు గోపి, గ్రామ పార్టీ నాయకులు సొంటి శ్రీనివాసరావు, కూచి పూడి మోహన్ రావు, రాజేష్ ఖన్నా, సయ్యద్ కరిముల్లా, కేసన రామకృష్ణ, కేసన్న ఎల్లారయ్యా నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# చాయ్ మీటింగ్‌లో ఉగ్ర, మాగుంట






కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కనిగిరి పట్టణంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చాయ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లోని చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుఅనుకున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ తొక్కుతూ కార్యకర్తలను

### పట్టణంలో వినూత్న ఎన్నికల ప్రచారం

ఉత్సాహ పరుస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. హోటళ్ల వద్ద టీ త్రాగడంతోపాటు టిఫన్ చేశారు. ఓటర్లను కలిసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, వివిఆర్ మనోహరరావు, ఐవి నారాయణ, జిలాని, జంషీర్, షరీఫ్, తిరుపాలు, బాలబాబు, రిజ్వాన్, కాసుల శ్రీరాములు, సంధాని, గుడిపాటి ఖాదర్, అహ్మద్, రిజ్వాన్, అచ్చాల రవి, కోటా సురేష్ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల సారధి జగనన్న:మడతల కస్తూరిరెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను ఆదరించాలని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని గురువాజీపేట పంచాయతీలో వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి తో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితరెడ్డి, గ్రామ సర్పంచ్ రవి,రెక్కల మాలకొండయ్య, రాగిపిండి మధు, చాగంటి రాజారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, మర్తల వెంకటేశ్వర్లు రెడ్డి, గంగసాని రామ సుబ్బారెడ్డి, రైతు నాయకులు పోలక సిద్ధారెడ్డి, ఆదినారాయణ రెడ్డి,షేక్ మస్తాన్, చల్లగాలి గురుస్వామి, సిగ్గం రెడ్డి శివారెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, బోల్లిగర్ల మల్లికార్జున, మీతికాల రోశయ్య, అచ్చాల తిరుపాలు, గంగవరపు నరసింహులు, గజ్జల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు: పానెం చిన్న హనిమిరెడ్డి





బల్లికురవ, మేజర్‌న్యూస్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రతి కుటుంబానికి పక్కాగా సంక్షేమ పథకాలు అందించారని అద్దంకి నియోజకవర్గ వైఎస్‌ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి తెలిపారు. మండలంలోని వైదన గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గురించి లబ్ధిదారులకు వివరిస్తూ, ప్రజలతో మమేకం అవుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్ళీ జగనన్నను, అద్దంకి ఎమ్మెల్యేగా పానెం చిన్న హనిమి రెడ్డి అనే నన్ను, బాపట్ల పార్లమెంట్ సభ్యులుగా నందిగం సురేష్‌ని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, మండల పార్టీ కన్వీనర్, మండల జెసిఎస్ ఇంఛార్జి, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేసవిలో ఆరెంజ్ జ్యూస్ తీసుకుంటే ఎన్ని లాభాలో..

వేసవికాలం వచ్చిందంటే శరీరానికి ఎక్కువగా నీటి అవసరం ఉంటుంది. వేసవిలో శరీరానికి కావలసిన తగినంత నీటిని తాగడం మాత్రమే కాదు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని పండ్ల రసాలను తాగడం కూడా ఎంతో మంచిది. వేసవిలో ఆరెంజ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నారింజ పండ్లలో శరీరానికి అవసరమైన పోషకాలు తగిన మోతాదులో ఉంటాయి. ఇందులో విటమిన్ సి లభిస్తుంది.

### వేసవిలో ఆరెంజ్ జ్యూస్‌తో జీర్ణ వ్యవస్థ మెరుగుదల

వేసవిలో ఆరెంజ్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల ఆరెంజ్ జ్యూస్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. అతిసారం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడంలో ఆరెంజ్ జ్యూస్ ఎంతో సహాయపడుతుంది.

### కళ్ళ సమస్యల నుండి ఉపశమనం

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతిరోజు ఆరంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల కంటి సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది ఇందులో ఉండే విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యం బాగుపడుతుంది. అంతేకాదు విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజ్ జ్యూస్ ను ప్రతిరోజు తీసుకోవడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.



# జగన్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం



మొదటి పేజీ తరువాయి అరాచకపు దౌర్జన్య వైసీపీని ఇంటికి పంపేందుకు జెండాలు వేరైనా ఏజెండా ఒకటే లక్ష్యంతో కూటమిగా ఏర్పడ్డామన్నారు.మే 13 న జరిగే ఎన్నికలు చాలా కీలకమన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని జనసేన పార్టీ అభ్యర్థిగానే భావించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత జన సైనికులపై ఉందన్నారు. చిన్నగంజం మండలంలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదన్నారు.

**జోరుగా ప్రచారం...**

చిన్నగంజాం మండల కేంద్రంలోని సోపిరాల చిన్నగంజాంలలో ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో అమలు చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. హాతిరిస్తూ దిష్టి తీస్తూ మహిళలు ఏలూరికి స్వాగతం పలికారు. చిన్నగంజాం మండలం అభివృద్ధికి ఏలూరి చేసిన కృషిని వివరిస్తూ మహిళలు మళ్ళీ నువ్వే రావాలంటూ ఆశీర్వదించారు. ఎమ్మెల్యే ఏలూరివెంట మహిళలు చిన్నారులు కదం తొక్కారు. చిన్నగంజాం రహదారులు జయహో సాంబన్న నినాదాలతో హోరెత్తించారు.

# మాజీ మంత్రి శిద్ధా ఇంట్లోకి అగంతకులు



మొదటి పేజీ తరువాయి తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరిస్తున్నారు.

**త్వరలో పట్టుకుంటాం: క్రైం ఏఎస్పీ శ్రీధర్**

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంట్లో అర్ధరాత్రి ఇద్దరు అగంతకులు చోరీకి పాల్పడేందుకు ప్రయత్నించారని క్రైం ఏఎస్పీ శ్రీధర్ తెలియజేశారు. అక్కడ వాచ్‌మెన్, పిఎస్‌వో అలర్ట్ అవడంతో అక్కడ నుండి గోడ దూకి పరారయ్యారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే అగంతకులను పట్టుకుంటామని ఏఎస్పీ శ్రీధర్ తెలియజేశారు. ఆయనతో పాటు వన్ టౌన్ సిఐ శ్రీధర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# గుజ్జుల యలమందారెడ్డికి నివాళులు



పామూరు, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉద్యమ నేత మాజీ పార్లమెంటు సభ్యులు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ గుజ్జుల ఎలమందారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా సిపిఐ నేతలు యలమందారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, నియోజవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, సహాయ కార్యదర్శి రాగిపాటి సూరిబాబు, సిపిఐ నాయకులు ప్రసాదు, మహేష్, ఫ్రాన్సిస్ ,రమణారెడ్డి, మహేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## పేస్‌లో ట్రామా, ఎమర్జెన్సీపై అవగాహన





టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రామా, ఎమర్జెన్సీలో లైఫ్‌ని సేవ్ ఎలా సేవ్ చేసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సిహెచ్ చరణ్ క్రిటికల్ కేర్, ఆస్టర్ రమేష్ నల్లూరి హాస్పటల్ నుండి పాల్గొన్నారు. సుమారుగా 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్డియాక్, బ్రెయిన్, శరీరంలోని ముఖ్య అవయవాలకు రక్త ప్రసరణ కొనసాగుతుందని, చుట్టు పక్కల ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ఉంటే సిపిఆర్ ఎలా చేయాలని అదే విధంగా 50 మంది విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయించారు. అనంతరం ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ యం.శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్, స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓయం రమణ బాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెల్త్ వాచ్ కమిటీ, కోఆర్డినేటర్ డా.బ్రహ్మం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## టీడీపీలోకి తిరుపతి రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో అధికారి పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు ప్రతి వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతు న్నారు. శనివారం నాడు మోటుపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ సర్పంచ్ గాలి తిరపతి రెడ్డి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, కనిగిరి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ చేరుకుతో ఇప్పటికీ మండలంలో ఆర్జీపురం సర్పంచ్ బొబ్బ తిరుపతమ్మ, గోకులం సర్పంచ్ చిలకల సుబ్బరత్తమ్మ, మరపుగుంట్ల సర్పంచ్ ఎడ్ల రాజేశ్వరి, వైఎస్‌ఆర్సిపి ఎంపీటీసీలు వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్ధన్ చేరారు. మే నెల 13 తేదీ లోపు పెద్ద భారీగా చేరికలు ఉంటాయని ఎన్నికల నాటికి భారీగా వైఎస్ఆర్ పార్టీ చెందిన ఎంపీటీసీలు సర్పంచులు తెలుగు దేశం లో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యని తెలుస్తుంది. వైయస్సార్ పార్టీ గండిపడి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మారుతుంది శనివారం మోటిపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, అమరావతి గ్రౌండ్స్‌లో మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో చేరారు.

## ఎస్సీలను ఏ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందో చర్చకు సిద్ధమేనా!



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎస్సీలను చంద్రబాబు నాయుడు ఇబ్బందులకు గురిచే శారని ఏ నిఘంటు వులు చదివి చెబుతు న్నారు. ఎస్సీ సెల్ అధ్యక్ష - నాగ మల్లేశ్వరరావు అన్న అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి,మాజీ మండల వైస్ ఎంపీపీ కనపర్తి సుం దరరావు అన్నారు.శనివారం భట్టిప్రోలులో ఆయన విలేక రులతో మాట్లాడుతూ శుక్రవారం మీరు అబద్ధాల పుట్ట ప్రెస్ మీట్ పెట్టారు.మీరు తెలిసి మాట్లాడారో తెలియక మాట్లా డారో మాకు తెలియదు.అయితే మీరు తెలుసుకోవా ల్సిన విషయాలు చాలా ఉన్నాయి.ఎస్సీలు పట్ల చాలా విషయాలు ఇంకా మీరు తెలుసుకోవాలి నేను కొన్ని విషయాలు చెప్తాను తెలుసుకోండి. అసలు తెలు గు దేశం పార్టీ పెట్టిందే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల కొరకు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆ నినాదంతోనే పార్టీని స్థాపించారు.పార్టీని స్థాపిం చబ డిన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి న తర్వాత అసెంబ్లీ తొలి అసెంబ్లీ స్పీకర్ గా మన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళ ప్రతిభ భారతిని తొలి స్పీకర్ గా ఎంపిక చేశారు.అదే విధంగా ఎంతోమందికి ఎస్సీ, బీసీ,మైనార్టీలకు ఉన్నతమైన చదువులు చదివిన వారికి, డాక్టర్లకు, లాయర్లకు,శాసనసభ్యు లు గా గౌరవించి ఇచ్చారు.

# ఎన్నికలలో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. బాపట్ల జిల్లా పోలీస్ శాఖ శరవేగంగా స్పందించి సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి సమర్థ్ మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సమర్థ్ (సెక్యూరిటీ అరేంజ్మెంట్ మ్యాపింగ్ అనాలసిస్ రెస్పాన్స్ ట్రాకింగ్ హబ్ ) మొబైల్ యాప్, ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల నియమావళి అతిక్రమించిన వారిపై నమోదు చేసిన కేసుల గురించి, గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన వారి పై ఇప్పడి వరకు నమోదు చెయ్యబడిన బైండోవర్ కేసుల గురించి, బాండ్ వైలేషన్ చేసిన వారిపై తీసుకోవలసిన చర్యల గురించి, అక్రమ రవాణాను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీ ఏప్రిల్ 27న శనివారం జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమర్థ్ మొబైల్ యాప్ సార్వత్రిక ఎన్నికల వేళ ఏదైనా అవాంఛనీయ ఘటన సంభవిస్తే జిల్లా పోలీస్ శాఖ వేగంగా స్పందించి సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి ఎంతగానో దోహదపడుతుంద న్నారు. సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల లొకేషన్లను ఎంతో సులభంగా గుర్తించ వచ్చనని, తద్వారా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాలను తక్షణమే పంపించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కంట్రోల్ రూమ్ నుండే పోలీస్ బలగాల లోకేషన్ లు గూగుల్ మ్యాప్ ద్వారా ట్రాక్ చెయ్యవచ్చునన్నారు. అదేవిధంగా ఏ ప్రాంతంలో ఏ పోలీసు అధికారి, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు, వారి వివరాలు, ఫోన్ నెంబర్ యాప్ ద్వారానే తెలుసుకోవచ్చునన్నారు. కనుక జిల్లాలోని ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది సమర్థ్ మొబైల్ యాప్ గురించి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని బైండోవర్ చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడే అవకాశం వున్నవారిని, గతంలో ఎన్నికల సమయంలో గొడవలలో పాల్గొన్నవారిని తప్పనిసరిగా బైండోవర్ చేయాలన్నారు. బైండోవర్ చేసినప్పటికీ సంఘవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తె విధంగా వ్యవహరిస్తే అటువంటి వారిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచి భాండ్ వైలేషన్ కు పాల్పడినందుకు జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకునే విధంగా చర్య తీసుకోవాలన్నారు.ఎవరైనా ఎన్నికల నియమావళినీ అతిక్రమించిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలన్నారు.అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టడానికి చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే ఎస్.ఎస్.టి బృందాలు అప్రమత్తంగా వ్యవహారింవహరించాలన్నారు. ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న విధులను సంబంధిత పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు వారి స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాటు చేయించాలన్నారు. పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరి లేని పోలింగ్ కేంద్రాలకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్పీ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, డిఎస్పీ క్రైమ్ పి.జగదీష్ నాయక్, జిల్లాలోని డిఎస్పీ లు, సిఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్



పిట్టలవాని పాలెం,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్ అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలిఅని అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ టీ.పి.విఠలేశ్వర్ పోలీస్ అధికారులకు సూచించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 27న శనివారం ఉదయం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ సందర్శించి తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు.బాపట్లని యోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరు గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్, ఖాజీపాలెంలో యంపి యు పి స్కూల్, రైతు భరోసా కేంద్రం, కప్పలవారి పాలెం యూపీ స్కూల్, పిట్టువారిపాలెం యూపీస్కూల్ లలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ సందర్శించి పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు గురించి, క్యూ లైన్ ల ఏర్పాటు గురించి, లైటింగ్, పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయు విధానం తదితర విషయాల గురించి పోలీస్ అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మే 13వ తేది జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందని, గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత పరమైన చర్యల గురించి పోలీస్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. అడిషనల్ ఎస్పీ వెంట బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, చందోలు ఎస్.ఐ టి.అనిల్ కుమారు, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## టీడీపీలో బందుట్ల 30 కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం, ఒందుట్ల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## పుట్టి పెరిగింది తెలంగాణ అయినా మా స్వగ్రామం గోదావరి జిల్లా అండి: తేనేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల , మేజర్‌న్యూస్: 1960లో హైదరా బాద్‌లో జన్మించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పనిచేశారు. తండ్రి సుబ్బయ్య ఐటీఐ ప్రిన్సిపల్‌గా తల్లి విజయలక్ష్మి స్కూల్ టీచర్‌గా పనిచే శారు.1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన కృష్ణ ప్రసాద్ పోలీస్ శాఖలో 34 ఏళ్లు పనిచేశారు.ఎన్ఐటి వరంగల్ నుంచి బిటెక్ పూర్తి చేసిన కృష్ణప్రసాద్ ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబిఏ పూర్తి చేశారు. మావోయిస్టుల్ని జనజీవన స్రవంతిలో కలకపడంలో కీలక పాత్ర పోషిం చారు. సంజీవని ఆపరేషన్‌తో మావోయిస్టులను ప్రజా జీవితంలో తీసుకు రావడానికి ప్రయత్నించారు. సరెండర్ స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందారు. ఎన్‌కౌం టర్లకు వ్యతిరేకంగా మావోయిస్టులను ప్రజాజీవితంలో కలిసేలా ప్రోత్సహించే వారు. 450మందికి పైగా మావోయి స్టుల్ని తిరిగి జనజీవితంలోకి తీసుకొచ్చిన రికార్డు ఉంది.డిసెంబర్ 2009లో ఐజీ పోలీస్ సర్వీసెస్ హెూదాలో ఉమ్మడి ఏపీలో 1865 పోలీస్ స్టేషన్లను కంప్యూటర్లతో అనుసంధానించారు. నాలుగు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు. రెండు రేంజ్లలో డిఐజిగా విధులు నిర్వర్తించారు.సీఐడి చీఫ్‌గా, ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈడీగా, ఏపీ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అడిషినల్ డీజీ బడ్జెట్‌గా, పోలీస్ అకాడమీలో డైరెక్టర్ గా పనిచేశారు. విజయవాడ పోలీస్ కమిషనర్‌గా, వరంగల్, విశాఖ రేంజ్‌లలో డిఐజిగా పనిచేశారు. నెల్లూరు, విశాఖపట్నం, మె దక్, గుం టూరు ఎస్పీలుగా గతంలో పనిచేశారు. ఉమ్మడి గుంటూరులో భాగమైన బాపట్లలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి గతంలో ఎస్పీగా పనిచేసిన అనుభవం పనికొస్తుందనే ఉద్దేశంతో కృష్ణ ప్రసాద్ అభ్యర్థిత్వాని చంద్రబాబు నాయుడు ప్రతిపాదిం చారు.బాపట్ల జిల్లా కేంద్రంలోని ఎమ్మె స్సార్ కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా స్థాయి విలేకరులతో ప్రత్యేక సమావేశాన్ని కృష్ణ ప్రసాద్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం హైదరా బాదును హైటెక్ సిటీగా మార్చారని ప్రముఖ మైక్రో సాఫ్ట్వేర్ లో సైతం ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావడంలో కృష్ణ ప్రసాద్ తనవంతుగా కృషి చేశానని తెలిపారు బాపట్ల జిల్లాను ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించి అభివృద్ధి చేసేందుకు రాజకీయరంగ ప్రవేశం చేశానని మీ అందరి సహాయ సహకారాలు నాకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ, బాపట్ల జిల్లా పార్లమె ంటు అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులు బాచిన చెంచు గరటయ్య, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## చిరంజీవి సురేంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు

-ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: నిత్యం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి సురేంద్ర ఇటువంటి పుట్టినరోజు పండుగలు అనేకం జరుపు కోవాలని తెలుగుదేశం పార్టీ కూటమి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,మాజీ మంత్రి నక్కా ఆనందబాబులు ఆశీర్వదించారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సురేంద్ర పుట్టినరోజు వేడుకల సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ నిత్యం పార్టీ అభివృద్ధికి నియోజకవర్గ పరిధిలో తన స్థాయిలో కృషి చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఇటువంటి పుట్టిన రోజు పండుగలు అనేకం జరుపుకోవాలని సురేంద్రను ఆశీర్వదించారు.ముందుగా తెలుగుదేశం పార్టీ గుర్తుతో రూపొందించిన కేకును వారిరువురూ కట్ చేసి సురేంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమురు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,నాయకులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,కనపర్తి సుందరరావు, కంభం సుధీర్,డొక్కు శ్రీనివాసరావులు, ఇంతియాజ్, ఇర్ఫాన్ బేగ్,లంకా మురళి,తాండవ కృష్ణ,లంకా ప్రసాద్, విజయ్ ఆదిన బసవ పున్నయ్య,తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు,సురేంద్ర, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన మాట తప్పని జగన్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు కానీ హామీలు చెప్పి ప్రజలను మోసం చేసే మనిషి కాదని చేయగలిగినవే చెబుతారని చెప్పాడంటే చేస్తాడని మాట తప్పే మనిషి జగన్మోహన్ రెడ్డి కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని చదలవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందుపరిచారన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు,జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావాలన్నారు. అందుకోసం ప్రజలు విజ్ఞతతోఆలోచన చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన చందు సాంబ శివరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లి ముంత ఏడుకొండలు,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,ఎంపీపీ యల్లమాటి మోహనరావు,మాజీ ఎంపీపీ విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య,చందోలు డేవిడ్ విజయ్ కుమార్ దాసరి ముత్తయ్య, దున్న మేరేస్ బాబు,మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జునరావు, గాజుల భానుప్రకాష్, గోపాలరావు, కెప్టెన్ శీను,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి ఎన్డీఏ కూటమి పాలనతోనే సాధ్యం



భట్టిప్రోలు, మేజర్న్యూస్: వైసిపి అరాచక పాలనతో 30 సంవత్సరాలు వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి రానున్న సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి మెరుగుపడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమీ అభ్యర్థి నక్కా ఆనందబాబు, ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాదులు అన్నారు.భట్టిప్రోలు మండలం ఐలవరం,వేమ వరం, సూరేపల్లి, తాతావారిపాలెం,కోనేటిపురం, పడమట పాలెం గ్రామాలలో ఆయా గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ఆనందబాబు,ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాదులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిరువురు ఇంటింటికి వెళ్లి కూటమి రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పలు ప్రాంతాలలో గుమ్మడికాయల దిష్టి తీసి,హారతులు ఇచ్చి తిలకందిద్ది స్వాగతం పలికారు.వారి ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అవినీతి పాలన,జరుగుతున్న అక్రమాలు ప్రతి ఒక్కరూ గ్రహించి రాష్ట్రంలో ప్రభుత్వం మారే విధంగా సహకరించాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరిగింది అన్నారు. నిరుద్యోగ యువతకు అధికంగా ఉద్యోగాలు వచ్చే విధంగా, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా అనేక పథకాల రూపకల్పన చేస్తున్నామన్నారు. నేతన్నలకు,నేత కార్మికులకు 50 ఏళ్లకే పింఛన్ అందించే విధంగా కూటం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని, దుర్మార్గమైన ఆలోచనతో జగన్ రాజధాని లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే అమరావతిని రాజధానిగా కొనసాగించేందుకు ఏర్పాట్లు జరుగుతాయి అన్నారు. తనతోపాటు,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాదు ను అధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరారు.ప్రచార యాత్రలో మాజీ ఎమ్మెల్యే మమ్మనేని వెంకటసుబ్బయ్య, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనందశేషుబాబు,మాచర్ల నాగరాజు, జొన్నాదులు వెంకటేశ్వరరావు,కూరపాటి రఘురామయ్య, వామనపల్లి కోటేశ్వరరావు,అనగాని ఏడుకొండలు, అత్తులూరి బాలకృష్ణ, ఈడే శ్రీనివాసరావు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,డొక్కు శ్రీనివాసరావులు,వేములపల్లి జగన్నాథరావు, గోవర్ధనగిరి విజయ్, గుర్రం నాగబాబు మూడు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఆనందబాబు.కృష్ణ ప్రసాద్

# ప్రజాగళం, ఇంటింటికి తెలుగుదేశం



దర్శి, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గం కురిచేడు మండలం కురిచేడు పట్టణం నందు కడియాల వెంకటేశ్వరరావు, కడియాల హిందూజా, గొట్టిపాటి పద్మ, కడియాల లక్ష్మి ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువతను నట్టేట ముంచిన సైకో ప్రభుత్వం. నిరుద్యోగంతో యువత భవిష్యత్తును కకళవికలాం చేస్తుంది. ఈ సైకో ప్రభుత్వం అని మండిపడ్డారు. గడిచిన ఐదు ఏళ్ళల్లో ఆంధ్రప్రదేశ్కి పరిశ్రమలు రావాలి అంటేనే బయపడేటట్టు చేసాడు ఈ సైకో జగన్, నవ్యాంధ్రప్రదేశ్ని చంద్రబాబు పరిశ్రమల ఆంధ్రప్రదేశ్గా ధృఢ సంకల్పంతో తీర్చిదిద్దితే, జగన్ రెడ్డి మాత్రం నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది అని ఏద్దేవా చేశారు. యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారు. యువగళం పథ కం ద్వారా ఆంధ్రప్రదేశ్లోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు రూ.3వేలు తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఇస్తుందని పేర్కొన్నారు. మద్యం మాఫీ చేస్తా అని ఎన్నికలు ముందు ప్రగల్భాలు పలికి, ఎన్నికలు అయ్యాక ఇంటింటికి మద్యం డోర్ డెలివరీ చేస్తున్న అసమర్థ ప్రభుత్వం, మద్యం బెల్ట్ షాపులు విపరీతంగా సొంత వైసీపీ నాయకుల ద్వారా పెంచి పోషించి ప్రజలను మద్యానికి బానిసలుగా చేశారు అని ఆరోపించారు. చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వైసీపీ దూకుడు



కంభం, మేజర్న్యూస్: పట్టణంలో శనివారం వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి, రోజువారీ పనులు చేసే కార్మిక వర్గ సోదరీమణులు దగ్గరికి గిద్దలూరు వైసిపి అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి బృందం ఆధ్వర్యంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ హుస్సేన్ బాషా, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం, జెఏసి కన్వీనర్ షేక్ డిష్ మున్న, ఎంపీటీసీలు ఎస్, ఎం,డి. రఫీ, ఇమ్మడి నాగరాజు, రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ షేక్.జాకీర్, వైసిపి నాయకులు షేక్.బాజీద్ బాషా, వార్డు మెంబర్లు డాక్టర్ సద్దాం హుస్సేన్,షేక్.నబీ సాహెబ్, వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐనముక్కల ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి సుధాకర్



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండలంలోని ఐనముక్కల గ్రామంలో శనివారం ఎన్నికల ఎర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలోని ఎస్సీ పాలెం దూదేకుల కాలనీ, కొండారెడ్డి కాలనీ, బీసీ కాలనీ, తదితర చోట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న పేద ప్రజల అభివృద్ధి చెందాలి అన్న తిరిగిజగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పాంప్లెట్లు పంచుతూ రాబోవు ఎన్నికలలో మే 13న వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఇద్దరికీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని కార్యకర్తలు నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రతి చోటకు తీసుకెళ్లి అందరికీ పరిచయం చేస్తూఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి పిఎసిఎస్ అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, గ్రామ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, చిట్యాల యోగి రెడ్డి చిట్యాల అయ్యప్ప రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, ఎక్కంటి మల్లారెడ్డి, లోకసాని వెంకట్రామిరెడ్డి, చిట్యాల రామకృష్ణారెడ్డి, డీలర్ కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎక్కంటి వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ చేయూత



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండలంలోని ఎర్రకురవ గూడెంలోని 40 చెంచు గిరిజన కుటుంబాలు కొండ ప్రాంతములో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. వేసవి కాలంలో ఎండ వేడిమినుంచి మరియు వర్షాకాలంలో గుడిసెలలోనికి వర్షం నీళ్లు రాకుండా ఉండేందుకు రూ.70 వేలు విలువ కలిగిన టార్ఫలిన్ పట్టలను, గిరిజన చిన్నారులకు నూతన వస్త్రములను ఇచ్చి గూడెంలోని గిరిజనులందరికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది అని మార్కాపురం జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ తెలియజేయడం జరిగింది. పశ్చిమ ప్రకాశం లోని పేద, బీద ప్రజలకు ఎన్నో రకాలుగా సేవచేయడం దేవుడు మాకిచ్చిన గొప్ప అవకాశం అని, నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము అని దేవుడు చెప్పినవిధంగా చేయడం చాలా ఆనందము కలిగిస్తుందని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ తెలియజేయడం జరిగింది. గిరిజన స్త్రీపురుషులు, చిన్నారులు పరిశుభ్రంగా ఉంటూ ఈ ఎండాకాలంలో ఎండ తీవ్రత నుంచి మీరు మీ పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ బెన్ని సునీతారూత్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కో ఆర్డినేటర్ యమ్.యస్ విజయ్ కుమార్ సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, ఫీల్డ్ మిషనరీస్ సింగా యేసుదాసు, యలకపాటి ప్రేమన్న, పూర్ణకంటి జేమ్స్, తంగిరాల సురేష్, బొప్పూరి ప్రభుదాసు, పల్లె ఓబులేసు, గూడెంలోని పెద్దలు పాల్గొనడం జరిగింది.

# వైకాపా మేనిఫెస్టో మరో నవమోసాల పుట్ట: ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్‌న్యూస్: వైకాపా మేనిఫెస్టో 2024 మరో నవమోసాల పుట్ట అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిసపాడు మండలం రావినూతల గ్రామంలో శనివారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొట్టిపాటి కి స్థానిక మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. జగన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో అంకెల గారడి అబద్ధాలు తప్ప మరేమీ లేదని దుయ్యబట్టారు. మళ్లీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకోవాలన్నదే జగన్ రెడ్డి ఏకైక లక్ష్యం అన్నారు. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ 2.20 లక్షల కోట్లు కాగా రానున్న ఐదేళ్లలో 3.20 లక్షల కోట్లకు పెరుగుతుందని అయినా పాత వాటినే కొనసాగిస్తామన్నారే గాని అదనంగా పెంచి ఇస్తామనే హామీలు నామమాత్రం అన్నారు. ప్రభుత్వ విధులు ప్రకృతి వనరుల కొల్లగొట్టడానికి నిధులు అట్టిపెట్టుకున్నారే గాని పేదలకు ఉదారంగా ఇచ్చిన హామీలు శూన్యమని ఆయన పేర్కొన్నారు. వైకాపా మేనిఫెస్టోలో అమ్మవడికి 2వేలు పెంచి ఒక్క బిడ్డకే ఇస్తామన్నాడని, కానీ తెదేపా మేనిఫెస్టోలో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ద్వారా లబ్ధి చేకూరిస్తామని చంద్రన్న హామీ ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. జగన్ రెడ్డి రైతు భరోసా పథకం ద్వారా 13500 నుంచి 16 వేలకు పెంచుతామన్నారని కానీ తెదేపా మేనిఫెస్టోలో అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి 20,000 ఇచ్చి దన్నుగా నిలుస్తామని తెలిపారు. పింఛన్ పెంపు 2028 జనవరిలో 250 రూపాయలు, 2029 జనవరిలో 250 రూపాయలు చొప్పున మొత్తం 500 పెంచుతామని జగన్ హామీ ఇచ్చారని అది కూడా మొదటి మూడో సంవత్సరాలలో మొండి చేయి చూపినట్లేనని మరో మారు అవ్వ తాతలను మోసం చేయడానికి జగన్ రెడ్డి సిద్ధమయ్యాడని అన్నారు. చంద్రబాబు 4 వేలకు పెంచి 2024 ఏప్రిల్ నుండి ఇస్తానని హామీ ఇచ్చారని, గతంలో కూడా 200 ఉన్న పింఛన్ ను 2000 పెంచింది చంద్రబాబు అని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ లా పవిత్ర గ్రంథం గా చూసి 99శాతం పైగా అమలు చేశానని అబద్ధాలు చెబుతూ పవిత్ర గ్రంథాలను అపవిత్రం చేశాడని అన్నారు. మధ్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పాడని, కరెంటు చార్జీలు తగ్గిస్తానన్న హామీపై మడమ తిప్పాడని అన్నారు. ఇసుక, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానని, అంగన్వాడి, ఆశా, హోమ్ గార్డ్ జీతాలు తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా పెంచుతానని, నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్సి వంటి అనేక మోసపూరితమైన మాటలు చెప్పి మాట తప్పాడని విమర్శించారు. టిడిపి హయాంలో అన్నా క్యాంటీన్లు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పసుపు కుంకుమ, అన్నదాత సుఖీభవ, చంద్రన్న భీమా, అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ వంటి 100 టిడిపి సంక్షేమ పథకాలు రద్దు చేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు మళ్ళీ నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రాన్ని పూర్వవైభవం దిశగా నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాలతో పేదప్రజలకు మరింత మేలు

## 4,5 వార్డులలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటికి మద్దతుగా ఎన్నికల ప్రచారం హర్షవర్ధన్





అద్దంకి, మేజర్ న్యూస్: తెదేపా మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో పేద ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని నాలుగు, ఐదు వార్డులలో శనివారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన కుమారుడు హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెదేపా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తుచేస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కృష్ణ ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ తన తండ్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రధానమైన సమస్య త్రాగునీరు అందడం లేదని మహిళలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. తెదేపా హయాంలో అద్దంకి పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం 85 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తే నేటికీ పూర్తి కాకపోవడం అద్దంకి పుర ప్రజల పట్ల వైసిపి ప్రభుత్వం యొక్క చిన్నచూపు కాదా అని ప్రశ్నించారు. తెదేపా అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యతగా పట్టణానికి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయిదని, దోచుకోవటమే లక్ష్యంగా పాలన సాగించారని మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ నిత్యం రాష్ట్రంలో అరాచకం సృష్టించారని అన్నారు. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దళిత వర్గాలకు రక్షణ లేదని, దళిత సంక్షేమం కోసం కేటాయించిన నిధులను దారి మళ్లించడమే కాకుండా దళితులపై దాడులకు పాల్పడుతూ అన్యాయంగా వారిన పొట్టణ పెట్టుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, ఒక్క ఛాన్స్ ఇచ్చిన ప్రజలు మరో ఛాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా లేరని వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పటం ఖాయమని హర్షవర్ధన్ వ్యాఖ్యానించారు.

## వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ళ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శ్రీపోలేరమ్మ అంకమ్మ పోతురాజు స్వామి వార్ల తిరుణాళ్ళ మహోత్సవం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక పాపరాజుతోటలో వేంచేసి ఉన్న స్వయంభూ పోలేరమ్మ అమ్మవారి తిరుణాళ్లను ఆదివారం రెండో రోజు కూడా వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తుల పేరిట ఆర్చకస్వాములు గోత్ర నామ పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ధర్మకర్తలు ఆసాది శ్రీని వాసరెడ్డి, ఆసాది వెంకటరెడ్డి, గుడి అభివృద్ధి కమిటీ సభ్యులు రవిలిశెట్టి వెంకట సాంబ శివరావు, కుక్కల మురళి, కామేశ్వరరెడ్డి, మాధవరెడ్డి, చందు, నటరాజ్, సిద్ధాంతి ఆసాది పోలిరెడ్డి పాల్గొన్నారు.



## అమెరికా యూనివర్సిటీ ఎన్నికల్లో పంగులూరు వాసి విజయం



పంగులూరు, మేజర్ న్యూస్: అమెరికాలో యూనివర్సిటీకి సంబంధించిన ఇండియన్ స్టూడెంట్స్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో రోహిత్ శ్రీ సాయి బాచిన అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు.బాపట్ల జిల్లా పంగులూరు గ్రామానికి చెందిన రోహిత్ శ్రీ సాయి అగ్రరాజ్యం అమెరికాలో సైతం సత్తా చాటి 75 శాతం ఓట్లు సాధించి యూనివర్సిటీ ఎన్నికలలో విజయం సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు . రోహిత్ శ్రీ సాయి తండ్రి బాచిన హనుమంతరావు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. అమెరికా యూనివర్సిటీలో ఘన విజయం సాధించడం పట్ల మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన బృందావనం వాసులు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 5వ వార్డు బృందావనం కాలనీకి చెందిన పలువురు వైసిపి నేతలు శనివారం కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి సుదర్శి శ్యామ్, జంగాల వెంకటరావు, పాలేటి కరుణాకర్, సత్యనారాయణ, కట్టా వెంకట నారాయణ, గుమ్మడి సురేష్, అల్లాడి అజయ్ తదితరులు పార్టీలో చేరారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, వార్డు అధ్యక్షులు దాసరి ప్రమోద్, పాలేటి కోటేశ్వరరావు, గేరా నరేష్, జంగాల రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థులను గెలిపించాలని సౌజన్య ప్రచారం



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణలోని కోవూరు రోడ్డు సాయిబాబా గుడి ప్రాంతంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఇంటూరి సౌజన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, అత్తంటి వరప్రసాద్, పీలా శ్రీనివాసులు, చుంచు వేణు, జమ్ము చైతన్య, తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, మచ్చా మనోహర్, చల్లా మహేంద్ర, నందికనుమల లక్ష్మణరావు, ఓరుగంటి రామ్మూర్తి, తూమాటి రవిబాబు, ముప్పవరపు కృష్ణ, కాకుమాని ప్రవీణ్ కుమార్, చల్లా మహేంద్ర, సవిడిబోయిన సాయి, పట్టణ మహిళ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పని అయిపోయింది

### - ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పని అయిపోయిందని రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేటట్లు జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో స్పష్టం చేస్తోందని టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టో పై శనివారం కూటమి అభ్యర్థి స్వామి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై వైసీపీ పార్టీ చెందినవారే పెదవి గురుస్తున్నారని స్వామి అన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి మేనిఫెస్టోను తట్టుకోవడం కష్టమని జగన్మోహన్ రెడ్డికి అర్థమైంది అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో సామాజిక పెన్షన్ 2028 వరకు 3 వేలు ఇస్తున్నట్లు ఆ ఎన్నికల



సంవత్సరంలో రెండుసార్లు 250 పెంచి 3500 చేస్తానని చెప్పడం వృద్ధుల పట్ల వితంతువుల పట్ల వైసీపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెలమైందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన నాలుగు వేల రూపాయల పెన్షన్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లిందని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వికలాంగులకు తెలుగుదేశం ప్రభుత్వం ఆరువేల రూపాయలు పెన్షన్ పెంపుకు ప్రకటిస్తే వికలాంగులు స్వీకరించారన్నారు. ఇలా జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో చూసి ప్రజలు జగన్ వస్తే మళ్ళీ బాదుడు మొదలవుతుందని భావిస్తున్నట్లు చర్చించుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ బీసీలకు అందించిన పెళ్ళికానుకను ఇంకా మార్పులు చేసి అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించే మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి, సామాజిక భద్రతకు కొలమానంగా ఉంటుందని స్వామి అన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడ్డారని స్వామి విమర్శించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని స్వామి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయని స్వామి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచక పాలనను





# స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలి

**ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**అసెంబ్లీల రిటర్నింగ్ ఆఫీసర్ల సమీక్షలో ఎన్నికల అబ్జర్వర్లు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై మరింత దృష్టి పెట్టాలని జిల్లాకు వచ్చిన ఎన్నికల అబ్జర్వర్లు చెప్పారు. జనరల్ అబ్జర్వర్లు డా. అరవింద్‌కుమార్ చౌరాసియా, మయూర్ కె.మెహతా, పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహ్మాన్, వ్యయ పరిశీలకులు రోహిత్ ఇందోరా, సాతే సందీప్ ప్రదీప్ రావు, డ్యూక్ బిశ్వాస్ శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను, ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్న తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 2183 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 486 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. అయినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాపరమైన చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తున్నామని, ఈ దిశగా వారికి అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయిలో 'స్వీప్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచే కోడ్‌కు విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షించడానికి వివిధ నిఘా బృందాలను కేటాయించామన్నారు. జిల్లా స్థాయిలో 16మంది ప్రత్యేక నోడల్ ఆఫీసర్లను నియమించి వివిధ అంశాలను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. రిటర్నింగ్ ఆఫీసర్ల స్థాయిలోనూ నియోజకవర్గాల్లో ఇదేవిధంగా ప్రత్యేక నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన వివిధ స్థాయి సిబ్బందిని గుర్తించి వారికి కావాల్సిన శిక్షణను కూడా ఇప్పటికే పలు విడతలుగా నిర్వహించామని వివరించారు. జిల్లాలోని పరిస్థితిని బట్టి స్థానికంగానే రిసెప్షన్ కేంద్రాలను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పలువురు అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, నాన్ బెయిలబుల్ కేసులను కూడా ఎగ్జిక్యూటివ్ చేస్తున్నామని చెప్పారు. లైసెన్సుడ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామని తెలిపారు. గ్రామాలలో పోలీసులు, ఇతర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో సమర్థంగా కమ్యూనికేషన్ కోసం ఏర్పాటు చేసుకున్న ప్రణాళికను కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు. అనంతరం ఎన్నికల నిర్వహణకు తమ పరిధిలో చేపట్టిన చర్యలను రిటర్నింగ్ అధికారులు వివరించారు. పోలీసు అబ్జర్వర్ హసీబ్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములకు డబుల్‌లాక్ కచ్చితంగా వేయాలని చెప్పారు. ఇద్దరు అధికారుల వద్ద ఈ తాళాలు ఉండాలని స్పష్టం చేశారు. వీడియోగ్రఫీతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా కోసం అవసరమైన జనరేటర్లను కూడా ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈసమావేశంలో జాయింట్‌కలెక్టర్, సంతనూతల పాడు నియోజకవర్గ రిటర్నింగ్‌ఆఫీసర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, ఏ.ఎస్.పి.కె. నాగేశ్వరరావు, డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని అబ్జర్వర్లు పరిశీలించారు. ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ ద్వారా జిల్లా వ్యాప్తంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న తీరును వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# టిజేఆర్ నోరు దగ్గర పెట్టుకో

**వైఎస్ షర్మిలరెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**మీడియాతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దాసరి రవి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిజేఆర్ నోరు అదుపులో పెట్టుకో, వైఎస్ షర్మిలరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు, బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దాసరి రవి డిమాండ్ చేశారు. ఒంగోలులోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీజేఆర్‌పై ఫైర్ అయ్యారు. చీమకుర్తిలో వై.యస్ షర్మిలా రెడ్డి ప్రచారయాత్రలో భాగంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే టి.జె.ఆర్ సుధాకర్ బాబుపై చేసిన అవినీతి, కమీషన్ల దందా మీద చర్చకు సిద్దంగా ఉన్నామన్నారు. చీమకుర్తి మున్సిపాలిటిలో 20 మంది బీనామి కార్మికులను పెట్టి ఒక్కొక్క వ్యక్తికి నెలకు రూ. 20,000 చొప్పున నెలకు 4 లక్షల రూపాయలు జీతాలు 5 సంవత్సరాలకు 2 కోట్ల 50 లక్షలు రూపాయలు మార్చుకోలేదా...? దీని మీద చర్చకు చీమకుర్తి మున్సిపాలిటి ఆఫీసు దగ్గర పారిశుద్ధ కార్మికుల మధ్యలో చర్చించుకుందా రా అని సవాల్ విసిరారు. చీమకుర్తిలో మున్సిపాలిటి పరిధిలో రక్షిత మంచినీటి పథకానికి 2018వ సం.లో ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు వారు 62 కోట్లు నిధులు విడుదల చేశారు. దానిని నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వారు టెండర్ దక్కించుకోగా కంపెనీ వారు 20 శాతం పనులు పూర్తి చేయగా బిల్లులు కోసం నాకు రూ 10 కోట్లు కమీషన్ ఇస్తే పనిని కొనసాగించండి లేదంటే పనిని నిలుపుదల చేయండి అని ఆ ప్రాజెక్టుకు అడ్డం పడలేదా దానికి కారణంగా చీమకుర్తిలో 30 వేల మందికి మున్సిపాలిటి పరిధిలో మంచినీరుని త్రాగకుండా చేశారు. చీమకుర్తి మండలంలో గెలాక్సీ లారీలా యజామాన్యాలు దగ్గర ఒక్కొక్క లారీ దగ్గర నెలకు 5 వేల రూపాయలు చొప్పున బెదిరించి తీసుకోలేదా, సంతనూతలపాడు నియోజకవర్గానికి సెంటిమెంట్ అయిన పశువుల సంతను క్రయ విక్రయాలు జరుగకుండా చేయలేదా అని అడిగారు. రాష్ట్రంలో దళిత ఎమ్మేల్యేగా ఉండి వై.సి.పి. ప్రభుత్వం జగన్ మోహన్రెడ్డి దళితులకు సంబంధించి 26 పథకాలు రద్దు చేసిన కూడా పల్లేత్తి మాటనకుండా దళితులను మోసం చేసిన దళిత ద్రోహివి నువ్వుని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆరోపించిన అంశాలపై ఏ చర్చికైనా తాను సిద్దంగా ఉన్నామని సవాల్ విసిరారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి :మాగుంట

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని టిడిపి కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి అన్నారు. మండలంలోని మొగులూరు గ్రామంలో శనివారం రాత్రి వారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ మాగుండం మాట్లాడుతూ జిల్లాలోని ఎరుగుబడి ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఇటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు అన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో త్రిబుల్ ఐటీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఇటుకైనా పెట్టి నిర్మాణం చేపట్టలేదు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి అధికారులకు ఇచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే 6 నెలల్లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు దరితికతిన త్రిబుల్ ఐటీ నిర్మాణం పూర్తిస్థాయి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వెలిగండ్ల మండలంలో వేసిన మెటల్ రోడ్లను తారు రోడ్లుగా మార్చుటకు కృషి చేస్తామని నరసమందాపురం పద్మాపురం బొంత గుంట్ల, చందలూరుపాడు, ఎరుగుపల్లి తదితర గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తారు రోడ్లను పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు. గన్నవరం అసంపూర్తిగా ఉన్న గన్నవరం బ్రిడ్జిని పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయినా మూడు నెలల్లోనే ఏర్పాట్లు చేసి అభివృద్ధి చేస్తానన్నారు. పాలేటి పల్లి రిజర్వాయర్ చేపట్టాలని గుర్తు చేశారు. కనిగిరి తనను ఎంపీగా వారు తెలిపారు అనంతరం ఆ గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమ్మరి కుంట పేతురు పాశం తిరుపతయ్య యాదవ్, తాళ్లపల్లి నుండి పందిళ్ళ బాదుర్ల, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు వైయస్ఆర్సీపీని వీడి తెలుగుదేశంలో చేరారు.



# వేగేశన సతీమణి హరికుమారి విస్తృత ప్రచారం





బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు సతీమణి హరికుమారి పిట్టలవాని పాలెం మండలం, పిట్టలవానిపాలెం గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. బీజేపీ, జనసేన, కార్యకర్తలు, అభిమానులు వెంటరాగ ప్రజల నుండి విశేష స్పందన లభించింది హరికుమారి గారు చేపట్టిన ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు లోకల్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక సమస్యలపై స్పందిస్తూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజుగారు విజయం సాధించగానే తాగునీరు, సాగునీరు, పంట కాలువల నిర్వహన, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, వీధి దీపాలు, అధ్వాన్నంగాం ఉన్న రోడ్ల మరమ్మతులు మొదలగు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపుతారని హరి కుమారి గారు వేగేశన నరేంద్ర వర్మ రాజుగారి తరపున హామీ ఇచ్చారు. టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పుష్పలీల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం సంజీవరాయని పేట గ్రామంలో శనివారం సాయంత్రం గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల, మాగుంట రాఘవ రెడ్డి మాగుంట చందనారెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం



పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయానికి కృషి చేస్తా



వేటపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని సంఘీభావం తెలిపిన మాజీ రామన్నపేట సర్పంచ్ బి.లీలానంద ప్రసాద్- అనంతలక్ష్మి శనివారం వారి స్వగృహంలో లీలానంద ప్రసాద్ దంపతులు సమావేశం ఏర్పాటు చేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ సజ్జ హేమలత, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డేటా నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొగ్గుల పార్థసారథి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు స్వస్తి పలుకుదాం



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనని వగ్గంపల్లి టిడిపి గ్రామ కమిటీ బైరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి ఎస్టీ కాలనీలో టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మే13న జరుగు ఎన్నిక లలో ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల రమేష్, రావి నాగార్జున చౌదరి, బైరెడ్డి నాగిరెడ్డి, ఎలికా నాగేశులు, రావూరి చంద్ర మౌళి, బైరెడ్డి రమణయ్య, ముక్కు తిరుపతయ్య, శ్రీరామ్ నాగార్జున, పుట్లూరి రమణారెడ్డి, దేవిరెడ్డి బాలు, మౌలాలి, బైరెడ్డి కొండారెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీకి ఓటమి ఖాయం



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం ముందు వైసీపీ ఓడిపోయి కొట్టుకుపోవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, టిడిపి మండల సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి అన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి యస్టీ కాలనీలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు విసుగు చెంది పోయారన్నారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి, చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల రమేష్, రావి నాగార్జున, పాక నాయుడు, బైరెడ్డి నాగిరెడ్డి, ఎలికా నాగేశులు, రావూరి చంద్ర మౌళి, బైరెడ్డి రమణయ్య, ముక్కు తిరుపతయ్య, శ్రీరామ్ నాగార్జున, పుట్లూరి రమణారెడ్డి, దేవిరెడ్డి బాలు, మౌలాలి, బైరెడ్డి కొండారెడ్డి పాల్గొన్నారు.

# జగనన్నది అవినీతి రహిత పాలన: ఆదిమూలపు సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నది అవినీతి రహిత పాలన అనిరాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులోని అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్‌లో శనివారం రాత్రి పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని దళిత వాడల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఐదు సంవత్సరాల పరిపాలన పారదర్శకంగాను, అవినీతి రహితంగా, సమర్ధవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించి ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినరేగా లబ్ధిదారుల ఖాతాలోనే నిధులు జమ చేయుటం జరిగిందని తెలిపారు. మరొకసారి రానున్న జగనన్న ప్రభుత్వంలోఅమ్మ ఒడి, అమ్మ దీవెన, చేయూత, డ్వాక్రా రుణాల పెంపుదల, పింఛన్ల పెంపుదల, రైతు భరోసా పెంపుదల, కాపు నేస్తం పెంపుదలలాంటి అనేక పథకాల రుణాలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగనకే దక్కుతుందాన్నారు. జగనన్న ప్రభుత్వంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, మహాత్మ జ్యోతిరావు పూలే దార్శనికంతో, జగజ్జీవన్ రావు స్ఫూర్తితో పనిచేస్తుందని తెలిపారు. కూటమ నాయకులు మాటలు నమ్మిఆ పార్టీలకు ఓటు వేసి జగనన్న ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను చేతులారా జారవిడుచుకోవద్దని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలోతెలుగుదేశం పార్టీకి తగిన బుద్ధి చెప్పి కొండేపి వైకాపా ఎమ్మెల్యేగాతనను, ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అధిక మెజార్టీ గెలిపించి రాష్ట్రంలో తిరిగి జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని మంత్రి సురేష్అంబేద్కర్ నగర్,అరుంధతి నగర్ దళితవాడల ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వాటర్ మందుకోసం హత్య చేసిన ముద్దాయి అరెస్ట్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంలో గురువారం రాత్రి రవీంద్ర హాస్పిటల్ దగ్గర షేక్ మహమ్మద్ రఫీ కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్ద యలగాల శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి హత్య చేయ బడ్డాడు. హత్య చేసిన ముద్దాయిని పోలీస్ అధికారులు అరెస్ట్ చేశామని తెలిపారు. పోలీస్‌ల కథనం ప్రకారం యలగాల వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావు పిర్యాదు మేరకు పోలసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముద్దాయి యర్రగొండపాలెం మండలం చెంచు కాలినికి చెందిన ఒరుగంటి రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లు శనివారం సాయంత్రం యర్రగొండపాలెం గ్రామములోని మార్కాపురం వెళ్ళు రోడ్డు లోకుంట వద్ద అరెస్ట్ చేయడమైనది తెలిపారు. మృతుడు చిన్నప్పటి నుండి మద్యానికి బానిసై, అల్లరిచిల్లరగా తిరుగుతూ, కుటుంబాని సరిగా పట్టించుకోకుండా వుండగా, అతనితో ముద్దాయి అయిన ఒరుగంటి రాజేష్ స్నేహంగా వుంటూ ఇద్దరు కలిసి మద్యం త్రాగుతూ వుండగా ది ఈనెల 25న మధ్యాహ్నం మందు త్రాగే విషయంలో గొడవ పడినట్లు, మృతుడు ముద్దాయిని కొట్టినాడు అని మనస్సులో పెట్టుకొని అతనిని చంపాలని ఆ రోజు రాత్రి మృతుడు రవీంద్ర హాస్పిటల్ ప్రక్క బజార్ లో కొత్తగా నిర్మిస్తున్న షేక్ మహమ్మద్ రఫీ ఇంటి వద్ద మృతుడు పండుకొని వుండగా అతడిని చంపాలనే ఉద్దేశ్యముతో ఒక పథకం ప్రకారం రాత్రి సుమారు సమయంలో ఇనుప రాడ్డు తీసుకొని వచ్చి, మృతుని ముఖము మీద గాయములు కలుగచేసి చంపినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆ తరువాత తప్పించుకొని తిరుగుతుండగా శనివారం అందిన సమాచారం మేరకు ముద్దాయిని అరెస్ట్ చేయడమైనది తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఈ కేసును త్వరితగతిన చేదించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు మార్కాపురం డిఎస్‌పి అధ్వర్యంలో యర్రగొండపాలెం సిఐ కె.రాములు నాయిక్ కేసును దర్యాప్తు చేపట్టి శనివారం ముద్దాయిని అరెస్ట్ చేయడమైనది తెలిపారు.

## వైసీపీలో 10 కుటుంబాలు చేరిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పున్నమి రిసార్ట్ నందు శనివారం దోర్నాలకు సంబంధించిన పది ముస్లిం కుటుంబాల వారు వైసీపీలో చేరడం జరిగింది. ఈ చేరికలు దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించగా వీరిని ఎర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ షేక్ ఖాసింవలీ షేక్ నన్నేసా ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు పార్టీలోకి చేరినట్లుగా తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నచ్చి ఈ పార్టీలోకి జాయిన్ కావడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లియాకత్, మండల కన్వీనర్ గంట వెంకటరమణరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# చావలి గ్రామంలో ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి గ్రామంలోని 119వ బూతులో ఇన్చార్జి లంకోజి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద బాబు శృతి భవిష్యత్తు గ్యారెంటీ,సూపర్ సిక్స్ పథకాలకు చెందిన కరపత్రాలనుప్రజలకు వివరించి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వెలివేల ఉపేంద్ర, దాసరి శ్రీనివాసరావు,తోట వెంకట సుబ్బారావు,గోపాళం వంశీ, గోపాళం సుబ్బారావు,గాజుల రాజ్ కుమార్,గోపాళం సాయి కృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న సీయం రాక

- బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ప్రచారంలో భాగంగా టంగుటూరు రానున్న సంగతి తెలిసిందే. శనివారం సాయంత్రంరాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి వై కాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పట్టణంలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిటంగుటూరు వచ్చే సందర్భంగా జాతీయ రహదారి వద్దగల జానో బేకరీ సమీపంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకై అధికారులంతా సంసిద్ధం కావాలి: పరిమళ సింగ్



బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు పారదర్శకతతో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ అన్నారు. ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్పీ, రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ లో పరిశీలకులు సమావేశం అయ్యారు. ముందుగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ కలిసి పరిశీలించారు.సార్వత్రిక ఎన్నికలు మే 13వ తేదీన సమర్థంగా నిర్వహించడానికి అధికారులంతా సంసిద్ధం కావాలని పరిమళ సింగ్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అనుసరించి ప్రతి కార్యక్రమం నిర్వహించాల్సి ఉందని ఆయన సూచించారు. అధికారులు ఎవరూ పొరపాట్లు చేయవద్దు,ఉన్నతాధికారులతో చర్చించి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈవీఎం యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా సరిహద్దులలో ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి. టీమ్ లు నిరంతరం తనిఖీ చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు వేసుకునేలా చూడాలన్నారు.సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నికల పరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా వివరించారు. ఎన్నికల సామగ్రి కొరత లేకుండా ప్రతి నియోజకవర్గంలో నూరు శాతం సమకూర్చామన్నారు. జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాలు, అధికారులు, ఉద్యోగుల నియామకం, కంట్రోల్ రూమ్, నోడల్ ఆఫీసర్లు, ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి టీమ్ లు పనితీరుపై పిపిటీ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ భద్రత అంశాలపై సిద్ధం చేసిన నివేదికను చదివి వినిపించారు.ఈ సమావేశంలో జిల్లాకు వచ్చిన సాధారణ పరిశీలకులు కాజన్ సింగ్, పోలీస్ పరిశీలకులు అయ్యప్ప, ఎక్స్పెండిచర్ పరిశీలకులు అనహయ్య, స్వప్నిల్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు పునః ప్రారంభిస్తాం

### - ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లను ఎందుకు రద్దు చేశారో వైసీపీ పాలకులు సమాధానం చెప్పాలని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ పాలకులను ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డు పైన జీవనోపాధి చేసుకొనే చిరు వ్యాపారులను కలుసుకొని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను వారికి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు



తెలుగుదేశం హయాంలో పేదల ఆకలి తీర్చేందుకు గిద్దలూరు పట్టణంలో అన్న క్యాంటీన్లను ప్రారంభించి కేవలం రూ.5లకే పేదలకు మూడు పూటల భోజనం అందించడం జరిగిందన్నారు. 2019లో అధికారంలోకి వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల పై అక్కసుతో వారి ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లను రద్దు చేసి పేదల కడుపు కొట్టిందన్నారు. పేదలకు సంక్షేమం అందించటం అంటే అన్న క్యాంటిన్లు రద్దు చేయటం, నిత్యావసర ధరలు, సిమెంట్, ఇసుక, గ్యాస్, విద్యుత్ ధరలు పెంచటమా అని రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమం, అభివృద్ధి కుంటు పడిందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో తాను గిద్దలూరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం గుండ్లమోటు నుండి పైపులైన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించడం జరిగిందని, అదే విధంగా రామన్న కత్తువా నుండి పైప్ లైన్ ద్వారా పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు 100 కోట్లతో పనులను ప్రారంభించడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు అభివృద్ధిపై గాని ప్రజల సంక్షేమంపై గాని దృష్టి పెట్టలేదన్నారు. తాను స్థానికుడనని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం ప్రజలకు సంక్షేమం అందించడమే తన లక్ష్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తనకు మద్దతుగా నిలిచి గిద్దలూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు బిజెపి, జనసేన, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాచవరం గ్రామంలో 15 కుటుంబాలు టిడిపిలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, యాచవరం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు, మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, బోయపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైసిపిని వీడి



తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకీ సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపు తథ్యమని వారికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## పాకలలో వైసీపీకి మళ్ళీ షాక్

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బడుగు బలహీన, పేద ప్రజలకు సంక్షేమ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. తూర్పు నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి నివాసంలో శనివారం పాకల గ్రామానికి చెందిన గొల్లమూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 25 కుటుంబాల వారు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి స్వామి



కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం ఉంటుందని స్వామి అన్నారు. పార్టీలో చేరిన వారిలో అల్ల రమణారెడ్డి, రామారావు, పిరకాల శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్ బాషా, షేక్ ఘాజి, షేక్ వలి, షేక్ బాషా, షేక్ చిన్న శ్రీను (బాబ్జి) తోపాటు వారికి చెందిన 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాకల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు.

# మాదిగల పంతం-జగన్ అంతం

### - ఎమ్మెల్యే ఏలూరికి ఎమ్మార్పీఎస్ మద్దతు

పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంగా ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావుకి బాపట్ల జిల్లా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మద్దతు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి పూర్తి మద్దతు





తెలియజేసినారని, ఎస్సీ వర్గీకరణ చేయడానికి తెలుగుదేశం పార్టీ మాదిగల పక్షాన నిలబడటం జరుగుతుంది. రేపు జరగబోయే ఎన్నికలలో పర్చూరు నియోజకవర్గంలోని మాదిగలంతా ఏకతాటిపై నిలబడి, జగన్ ప్రభుత్వం మాదిగల పట్ల చూపిన నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ,"మాదిగల పంతం- జగన్ అంతం" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఏలూరి సాంబశివ రావు గెలుపు కోసం పని చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు బుడం గుంట్ల లక్ష్మీనరసయ్యమాదిగ ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాదిగలతో పాటు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్, జిల్లా నాయకులు జనరాజుపల్లి సుబ్బారావు, పల్లెపోగు నాని, మండల నాయకులు తాళ్లూరి బెన్నియ్య, గానుగపాటి సురేంద్ర, ఉసురుపాటి సురేష్, మంద కిషోర్, నేలపాటి బాబు తదితరులు పాల్గొని పూర్తి మద్దతును అందజేయడం జరిగింది.

## ఎన్నికల ప్రచారంలో మాగుంట చందనారెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందనా రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి, కందుల వసంత లక్ష్మి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి





తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, 1వ వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఎయిడెడ్ పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది ఓపిఓలుగా 49 మంది నియమితులైనారు. వీరి విధులకు సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో



సహాయ రిటర్నింగ్ అధికారి సిద్ధార్థ, ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ రామ చంద్ర రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ మొర్రి పిచ్చయ్య, భూపని వెంకట నారాయణలు పాల్గొన్నారు.

## 15 కుటుంబాలు టిడిపిలో చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 5వ ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు కరాటపు రాజు, ఆమోస్, వై.నాగబాబు ఆధ్వర్యంలో వైసిపి వీడి టీడీపీ ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర



నరసింహారెడ్డి సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఉందన్నారు .సూపర్ సిక్స్ పధకాలు అన్ని వర్గాల పేదలకు మేలు చేకూరుస్తాయని చెప్పారు. వైసీపి పాలనలో అరాచకాలు అక్రమాలు తప్పా అభివృద్ధి జరగలేదన్నారు. వైసిపి రాక్షస పాలన భరించలేక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ మాగుంటను గెలిపించాలని కోరారు.

## ముత్తుముల సమక్షంలో 20 కుటుంబాలు చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు పట్టణానికి చెందిన వేములపాటి చెన్నయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని 20 కుటుంబాలకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే



ఎన్నికల్లో అశోక్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన షేక్ బడే, షేక్ రషీద్, షేక్ షాకీర్, జి.అల్లూరయ్య, జి.భాస్కర్, షేక్ బాషా, పాండు, రఫీ, నాయక్, ప్రేమ్, సుబ్బరాయుడు, ఖాదర్ బాషా, రసూల్, ప్రసాద్, రాజేష్, వెంకీ, మహబూబ్ బాషా, కాసిం, కాజా, వలి తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మి గెలుపుకు భరత్ ప్రార్థనలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలవాలని ఆమె సోదరుడు గొట్టిపాటి భరత్ ప్రార్థనలు నిర్వహించారు. మార్టూరులో జరిగిన ఊరుసులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు భరత్‌కు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి గుజ్జుల యల్లమందా రెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడిన మహోన్నత వ్యక్తి గుజ్జుల యల్లమందా రెడ్డి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ అన్నారు. శనివారం దర్శి చెంచయ్య భవనంలో స్వాతంత్ర సమర యోధుడు, కమ్యూనిస్టు పార్టీ రాజకీయ నాయకుడు మాజీ



పార్లమెంటు సభ్యుడు గుజ్జుల యల్లమందా రెడ్డి 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల యల్లమందా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిపి రామారావు, ఎస్‌డి మౌలాలి, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసీం వలి, పుట్టా సుబ్బారావు, సయ్యద్ ఇమామ్ హుస్సేన్, సయ్యద్ సిద్ధిక్, ప్రభాకర్, అంజి, పవన్ కుమార్, ఖాదర్ బాషా చింతలపూడి చిన్న వెంకటసుబ్బయ్య షరీఫ్, అన్వరులా, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# కౌరవ సభను - గౌరవ సభగా మార్చాలి : స్వామి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర శాసనసభను వైసీపీ ప్రభుత్వం కౌరవ సభగా మార్చిందని తిరిగి శాసన సభను గౌరవ సభగా మార్చే సమయం ఆసన్నమైందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు మండలంలోని చిరుకూరపాడు, నర్సింగోలు, రామచంద్రపురం, పైడిపాడు, అక్కచెరువు పాలెం, సతుకుపాడు, కామేపల్లి గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి మాట్లాడుతూ నిండు అసెంబ్లీ సాక్షిగా అన్న నందమూరి తారక రామారావు బిడ్డను ఆగౌరవ పరచిన శాసనసభను చంద్రబాబు నాయుడు గౌరవ సభగా మార్చిన తర్వాతే శాసనసభలో అడుగుపెడతానని శపథం చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని స్వామి అన్నారు. మే 13లో జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే శాసనసభ గౌరవ సభగా మారుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన నయ వంచక పాలన రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. ఆదిమూలపు సురేష్ ఈమధ్య వలస పక్షి అంటే తెగ గింజుకుంటున్నాడని స్వామి ఎద్దేవా చేశారు. ఏమయ్యా సురేష్ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి నియోజకవర్గ మారే నువ్వు వలస పక్షివి కాక ఏమవుతావని నియోజకవర్గ ప్రజలు అడుగుతున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటున్నావ్, గతంలో నీకు అవకాశం ఇచ్చిన ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు నియోజకవర్గాలు ఎందుకు నెంబర్ వన్ కాలేదు. అంటే నీకు చేతకాకనా, లేక నీ జగన్మోహన్ రెడ్డి నిన్ను పనిచేయడం లేదా ప్రజలకు చెప్పాలని స్వామి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకోలేక జగన్ రెడ్డి చెల్లి అన్న కనికరం లేకుండా ఆడవాళ్లు కట్టుకున్న చీరల మీద మాట్లాడుతున్నారని స్వామి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయని స్వామి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక నియోజక వర్గంలో ఆగిపోయిన ప్రతి పనిని పూర్తి చేసి వాడుకులోకి తెస్తామన్నారు. యువ నేత నారా లోకేష్ ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్ గా మార్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మన జిల్లాలోనే కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని స్వామి తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవనశైలిలో సమూల మార్పులు తీసుకువచ్చి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరిచే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి జిల్లాలో ఉన్న స్థానికులపై పోటీ చేసే దమ్మున్న నాయకులు దొరక్క వలస పక్షులగా అక్కడ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చిత్తూరు జిల్లా నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఇక్కడ ఎర్రగొండపాలెం నుంచి సురేష్ ను తీసుకు వచ్చారన్నారు. దామచర్ల మాగుంట కుటుంబాలు ప్రజా శ్రేయస్సు కోసం గత 30ఏళ్లగా కృషి చేస్తున్నారని ఆ కుటుంబాలపై నేటికీ చిన్న అవినీతి ఆరోపణ లేవని స్వామి తెలిపారు. స్వచ్ఛమైన ప్రజా సేవ చేసే స్థానికులైన మమ్మల్ని ఆశీర్వదిస్తారో, లేక వలస పక్షులకు ఓటేసి బాధపడతారో తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం మే 13 జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, పేముల విజయనిర్మల, జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నాయకులు బాలకోటయ్య తోపాటు స్థానిక నాయకులు నంబూరి వీరరాఘవులు, గొర్రెపాటి మాధవ, నలతోటి రామారావు, గుండపనేని వెంకటేశ్వర్లు, ఆరికట్ల రమణయ్య, పాతూరి కోటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, గొల్లపూడి శ్రీనివాసులు, బత్తిన కృష్ణారావు, బత్తిన పూర్ణచంద్రరావు, కొమ్మలపాటి కృష్ణ, మండవ మల్లికార్జున, బాబు, నల్లయ్య, రమేష్ రెడ్డి, ఏలూరి రాంబాబు, గంటా చిరంజీవితోపాటు బీజేపీ, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## పోలేరమ్మ హుండి ఆదాయం రూ.2,60,000లు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో పాలేటి నదిపై వెలిసిన పోలేరమ్మ తిరునాళ్ల వైభవంగా ముగిసింది. మండలంలోని చుట్టు పక్క గ్రామాలు భక్తులు వేలాదిమంది పాల్గొని నైవేద్యం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారు ఉండిలో ఉన్న విరాళాలను లెక్కించారు మొత్తం రూ.2,60,000లు వచ్చినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 30 వేల రూపాయలు అదనంగా విరాళాలు వచ్చాయి. అమ్మవారికి చీరలు, రవికలు, బంగారు వస్తువులు భారీగా కానుకలు సమర్పించుకున్నారు.

## టిడిపిలోకి 25 కుటుంబాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి వైఎస్ఆర్సిపి నుండి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. మండలంలోని నర్సింగోలు, రామచంద్రాపురం గ్రామలలో వైసీపీకి చెందిన 25 కుటుంబాల వారు ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండవాలు కప్పి టిడిపిలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని స్వామి అన్నారు. లినర్సింగోలు గ్రామం నుండిలి పార్టీలో చేరిన వారిలో గోనా లాభోను, గోన సుశీల, పాలేటి రూబేను, పాలేటి ఆమోసు, పర్రె వెంకటేశ్వర్లు, గాలిమేటు పవన్, ఎండ్లూరి నాగరాజు, ఏజర్ల వెంకటేశ్వర్లు, గోన తీరు తోపాటు వారి కుటుంబాలు వారికి చెందిన వారి కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. లిరామచంద్రపురం గ్రామం నుండి పార్టీలో చేరిన వారిలో నేతి రామకృష్ణ, నేతి నారాయణ, నేతి రవిబాబు, మాదినేని జనార్ధన్, మాదినేని నరసింహారావు, చెన్నారెడ్డి చిన్న నరసింహం, తొట్టెంపూడి హరిబాబు, తొట్టెంపూడి మధు తోపాటు వారికి చెందిన 15 కుటుంబాల వారు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రతి ఒక్కరూ ఈ 15 రోజులు కష్టపడి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, పేముల విజయనిర్మల, జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నాయకులు బాలకోటయ్య, స్థానిక నాయకులు పాతూరి కోటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, గొల్లపూడి శ్రీనివాసులు తోపాటు బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.





## టిడిపిలో పెరుగుతున్న జోష్

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపిలోకి రోజు రోజుకు వలసలు పెరుగుతూ ఉన్నాయి. దీనితో టిడిపి క్యాడర్‌లో రోజు రోజుకు మరింత జోష్ పెరుగుతుంది. దర్శి మండలంలోని కట్టబటివారిపాలెం 20 కుటుంబాలు షేక్ బాషా, చిట్టిబాబు ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సవినయంగా పార్టీలోకి ఆహ్వానించారు. చిగురి విక్రమ్, గర్నెపూడి రాజేష్, జస్వంత్ వెంకట్ తేజ, ధూపాటి నవీన్, ఎస్కే మస్తాన్ బాషా, బచ్చవరపు సన్నీ, గుండా అరవింద్ బాబు, ఆర్లగన్నా యాదవ్, గాలి కృష్ణ యాదవ్, వెంకట్, ఆలపాటి రాజా, పాలికేటి జశ్వంత్, జొన్నలగడ్డ బాల జగదీష్, గూడూరు చందు, ప్రతాప్, వై.ప్రవీణ్ కుమార్, బి.నవీన్, టి.దినేష్, దాసరి కార్తీక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండల టిడిపి నాయకులు బొల్లేపల్లి ఆదినారాయణ పాల్గొన్నారు.



## బాలయ్యకి టిడిపి నాయకులు ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం ఎస్సీ కాలనీలో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు గోనుగుంట్ల బాలయ్య మృతి చెందాడు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, సీతారాంపురం గ్రామ కమిటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, తానిగుండాల వెంకటరామిరెడ్డి,షేక్ జిలాని, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మే 13న జరిగే ఎన్నికలలోమన అందరి గుర్తు ఇదే. మన రాష్ట్ర భవిష్యత్తు గుర్తు కూడా ఇదే ఇదే అని సైకిల్ గుర్తుకే మన ఓటు ముద్ర వేయాలని రాష్ట్ర ఐటీడీపీ నాయకులు దోసపాటి బ్రహ్మం గౌడ్ సైకిల్‌ని ఎత్తి చూపించి కనిగిరి సెంటర్లో ప్రత్యేక ఆకర్షణతో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు.

## కొమ్మినేనివారిపాలెం ఎన్నికల ప్రచారంలో కమల కిషోర్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్(బాబి) శనివారం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ అన్న జగన్ రెడ్డి నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడని ఈ 5 ఏళ్లలో ఎవరి జీవితాల్లో మార్పు రాలేదని అందరూ తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఊరు వాడ ఏకమై మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి వైసిపిని బంగాళఖాతంలో కలపాలన్నారు. జగన్ రెడ్డి రాతియుగం పోయి తెలుగుదేశం, బిజెపి, జనసేన స్వర్ణయుగం తెలుగుజాతికి రావాలని, జగన్ రెడ్డి ఒక్క చాన్స్ నమ్మి రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గరికపాటిని కలసిన గొట్టిపాటి భరత్, లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గరికపాటి వెంకట్‌ని గొట్టిపాటి భరత్, డాక్టర్ లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జనసేన దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గరికపాటి వెంకట్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం వేంపాడులోని వెంకట్ అతిథి గృహంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్, గొట్టిపాటి భరత్, గరికపాటి వెంకట్ సమావేశమయ్యారు. గొట్టిపాటి లక్ష్మీ గెలుపే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసేలా కృషి చేయాలని అందుకు సంబంధించిన కార్యాచరణను చర్చించారు. గరికపాటి వెంకట్, లక్ష్మిలు కలిసికట్టుగా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్స్‌ను కూడా సిద్ధం చేస్తున్నట్లు ఉమ్మడి వ్యూహంతో దర్శిలో తెలుగుదేశం జనసేన బిజెపి జెండా ఎగిరే విధంగా ముందుకు వెళుతున్నట్లు ఇరు పార్టీల నాయకులు ప్రకటించారు.



## బాలకృష్ణ స్వర్ణాంధ్ర సాకారం యాత్రను విజయవంతం చేయాలి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య

మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఈ నెల 30న కొండపి నియోజకవర్గ పరిధిలోని మర్రిపూడి మండల కేంద్రంలో జరగబోయే సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శంఖారావ యాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మర్రిపూడిలోని సభా ప్రాంగణాన్ని శనివారం దామచర్ల సత్య స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా నందమూరి బాలకృష్ణ స్వర్ణాంధ్ర సాధికార యాత్ర పేరుతో కొండేపి నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని సత్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు నర్సారెడ్డి, నరసింహారావు, వీరనారాయణ, ఎర్రమోతు శ్రీనివాసులు, హనుమారెడ్డితోపాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎస్పీ, సబ్‌కలెక్టర్



కందుకూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కందుకూరు పర్యటన సందర్భంగా పామూరు రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభ స్థలాన్ని అధికారులు పరిశీలిం చారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్‌ఆఫీస్, సబ్‌కలెక్టర్ విద్యాధరి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ, సిఐ నఫీజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన కరేడు వాసులు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలం కరేడు పంచాయతీకి చెందిన మక్కే మోషే, కొల్లూరి మహేష్, పోలుబోయిన శ్రీనివాసులు, ఇంకా పలువురు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో తగిన గుర్తింపు లేదని, ఇంటూరి నాగేశ్వరరావు ఇస్తున్న భరోసాతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని, రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా కష్టపడతామని కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, స్థానిక నాయకులు కొల్లి వెంకటరమణ, రేగలగడ్డ శ్రీను, మద్దెల శ్రీధర్, మల్లవరపు వెంకటరావు, మక్కే వెంకటేశ్వర్లు, ఎం.సాయి, బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న టిడిపి ప్రచారం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి, తనయుడు ముత్తుముల దినేష్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. అందులో భాగంగా ఆయన ప్రజలకు 50, 51, 52 బూతులలో జోరుగా కొనసాగు తున్న తెలుగుదేశం పార్టీ ప్రచారం రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మన భవిష్యత్తు పిల్లల భవిష్యత్తు రాబోయే రోజుల్లో అభివృద్ధి జరగాలన్న ప్రాజెక్టులు పూర్తి అవ్వాలన్న మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న ఖచ్చితంగా అందరం కలిసికట్టుగా ఉంటూ తెలుగుదేశం పార్టీని గెలిపించుకునే అవసరం మనందరిపై ఉందని ఈ ప్రచారంలో కంభం మండల టిడిపి నాయకులు వివరించారు. మనమందరం తప్పక సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన హ్యాపీబాషా, పలు ముస్లీం కుటుంబాలు

### - ఇంటూరికి మద్దతు తెలిపిన ప్రముఖులు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు షేక్ హ్యాపీబాషా, వారితోపాటు మరికొన్ని ముస్లిం కుటుంబాలు



శనివారం కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. 3, 19 వార్డులకు చెందిన హ్యాపీబాషా బంధుమిత్రులు నజీర్, హర్షద్, కరీముల్లా, శైలేష్, బాజీ, రహమత్, గౌస్, సమీర్ తదితరులు వార్డు నాయకులు సయ్యద్ సుల్తాన్ ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముస్లీంలకు అండగా ఉంటామని వారి సమస్యలను పరిష్కరి స్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, స్థానిక నాయకులు షేక్ ఫజల్, అశ్వక్, సలీం, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, పార్టీ నాయకులు రూబీ, గౌస్, ఫిరోజ్, పాజల్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### - ఎంపిగా మాగుంటను,ఎమ్మెల్యేగా కందులను గెలిపించండి



పొదిలి,మేజర్‌న్యూస్:చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో టిడిపి రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,ఆవులూరి కోట్వేర రావు, ఆవులూరి కోటప్పనాయుడుల ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల విగ్నేష్‌రెడ్డి ఇంటింటికి తిరిగి వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేత విధానాలు, మోసాల గురించి ప్రజలకు వివరించారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.వైకాపా 5 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు.జగన్ ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని దుయ్యబట్టారు.రానున్న ఎన్నికల్లో ఎంపిగా మాగుంట శ్రీనివాసరెడ్డినెమ్మెల్యేగా కందుల నారాయరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన విగ్నేష్‌రెడ్డికి ఆవులూరి యలమందపూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సతకరించారు. మహిళలు అడుగడుగునా తిలకందిద్ది హారతులు పట్టారు. కార్యక్రమంలో రవికుమార్, విజయభాస్కర్,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి),మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,ే ఎక్ మౌలాలీ,ముల్లా బుచ్చిబాబు, జవ్వాజి వెంకటేశ్వర్లు, పోలదాసు బ్రహ్మయ్య,జవ్వాజి సుదాకర్,జవ్వాజి శ్రీనివాసుల, దొండపాటి చంద్రరడ్డి,యజమన చ్నకశవుల,తలగన రమయ్య,గుడిపాట నగయ్యవీఇకుంట అల్లామదార్,గుడి పాటి రవ,బాబు,వరికూటి అశోక్ తదతరలు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి ,అన్నాలకు ఒక్క అవకాశం ఇవ్వండి

### - ఎన్నికల ప్రచారంలో అన్నా కోడలు అన్నా అనూష

పొదిలి,మేజర్‌న్యూస్:ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి,ఎమ్మెల్యేగా అన్నా రాంబాబుకు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నా రాంబాబు కోడలు అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ శనివారం స్తానిక పడమటిపాలెం,మసీదుతోటలో అన్నా అనూష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్ధించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,మల్లా జాకీర్,సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి,నగర పంచాయతీ వైకాపా కన్వినర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మెట్టు రమణమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత, తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి, దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా, గుంటూరి అనురాధ,ఎం శ్రావణి,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న,ముల్లా జిలానీ,ముల్లా ఆరీఫ్,ముల్లా మన్సూర్,షేక్ బుజ్జి,షేక్ అబ్దుల్ సమీర్,ముల్లా బాబు,ముల్లా జిందాబాష తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ ఇమాన్‌కు ప్రోత్సాహక బహుమతి అందించిన లాల్‌పౌండేషన్

పొదిలి,మేజర్‌న్యూస్:10వ తరగతిలో 595 మార్కులు సాధించిన గీతంజలి పాఠశాల విద్యార్థి షేక్ మహమ్మద్ ఇమాన్‌కు శనివారం లాల్‌పౌండేషన్ రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని లాల్‌పౌండేషన్ మేనేజర్ షేక్ షర్మిల అందించారు.పదవతరగతి పరిక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇమాన్‌ను లాల్‌పౌండేషన్ ఛైర్మన్ ఎంఎ ఆకీబ్‌అహ్మద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇమాన్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కూటమి విజయానికి కృషి చేస్తాం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి విజయానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని రామన్నపేట మాజి సర్పంచ్ బట్టా లీలానందప్రసాద్ అన్నారు. స్థానిక రామన్నపేటలో బట్టా లీలానందప్రసాద్-అనంతలక్ష్మిలు వారి స్వగృహంలో



శనివారం సమావేశం నిర్వ హించగా ముఖ్య అతిథిగా ఎంఎం కొండయ్య, సజ్జా హేమలతలతో పాటు పలువురు ఉమ్మడి కూటమి ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డేటా నాగేశ్వరరావు, బొగ్గుల పార్ధసారధి తదితర ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మక్కినవారిపాలెం గ్రామానికి చెందిన సంతమాగులూరు మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్ కుమార్ తో పాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు శనివారం స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు కల స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో ఎమ్మెల్యే గొట్టిపాటిని కలిసి తన సంఘీభావాన్ని ప్రకటించారు రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ విజయానికి గొట్టిపాటి రవికుమార్ గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మక్కిన జగదీష్ గొట్టిపాటి చౌదరి బాబు పాత మాగులూరు సర్పంచ్ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఇ.బి స్టేషన్ పరిధిలో పోలీసుల దాడులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఎస్సీబీ స్టేషన్ పరిధిలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకొని వంద మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు దాడుల్లో హనుమంతునిపాడులో ఒక వ్యక్తి వద్ద అక్రమ మద్యం 25 బాటిల్స్ దొరకగా,మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 75 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ప్రభుత్వ మద్యం షాపుల్లో సేల్స్ మెన్స్,సూపర్ వైజర్స్ బాటిల్ కు అదనంగా రూ 10 లు తీసుకొని అమ్మకాలు చేసినట్లు విచారణలో నిందితులు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాల్లో సంబందం ఉన్న ప్రభుత్వ వైన్ షాప్ సిబ్బంది ని కొనుగోలు చేసిన వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి కేసులు నమొదు చేసినట్లు పొదిలి ఎస్.ఇ.బి సి.ఐ ఈశ్వర్ రావు తెలిపారు. దాడులలో ఎస్సై డి.శ్రీకాంత్ రెడ్డి,ఎ.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసి కట్టుగా పనిచేసి గెలిపిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: మనమందరం కలిసి కట్టుగా పనిచేసి ఉమ్మడి కూటమిని గెలిపిద్ధామని ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ భవనంలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ది చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు రావాలని గుర్తు చేశారు. వార్డులలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకుల వివరాలు తెలిపితే అందరినీ కల్పి సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని ఎంఎం కొండయ్య అన్నారు. చీరాలకు మంచి చేద్దామని, మనం చేసే మంచి పనులే ప్రజలకు చెబుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమా మహేశ్వరరావు, సజ్జా హేమలత, మామిడాల శ్రీనివాసరావు, తెన్నేటి కృష్ణ ప్రసాద్ తనయురాలు రమ్య, మువ్వల వెంకటరమణారావు, నాశిక మణికుమార్, అరవపల్లి కుమార్ తదితర వైపీపీ నాయకులు పాల్గొన్నారు.





## దామచర్ల, మాగుంటలను గెలిపించాలి

**- కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరుతూ కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాను అందజేస్తూ వివరించారు. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో దామచర్ల జనార్ధన్ రావు సతీమణి దామచర్ల నాగ సత్యలతమ్మ, సోదరి మాధవి, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కనిగిరి అభివృద్ధి కోసం ఉగ్రకు అండగా నిలవాలి : ఎంపీ మాగుంట





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి భవిష్యత్తుకు ఈ ఎన్నికలు ఒక అవకాశమని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ కోసమే పరితపించే నాయకుడు ఉగ్రనరసింహారెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండులో కనిగిరి పట్టణం, రూరల్ టీడీపి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్డీఏ కూటమి చార్జిషీట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కనిగిరి అభివృద్ధి కోసం ఉగ్రనరసింహారెడ్డి సూపర్ 5 గ్యారెంటీల సాధనకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కొన్ని మాసాలు గడిస్తే కనిగిరికి రైలు వస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న తరువాత ఉగ్రనరసింహారెడ్డితో కలసి నిమ్జ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కనిగిరిలో ఎప్పుడూ మాగుంట కుటుంబానికి మెజారిటీ ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూడా అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ 5 ఏళ్లలో కనిగిరి నియోజకవర్గంలో కొత్తగా చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. చంద్రబాబు సహకారంతో ఇచ్చిన 5 గ్యారెంటీలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. నాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కనిగిరి అభివృద్ధికి ఎంపీ మాగుంట సహకరించారని తెలిపారు .ప్రజలకు సేవ చేస్తూ పేద ప్రజలకు సహాయం చేస్తూ పేద ప్రజలకు అండగా ఉన్నానని పేర్కొన్నారు. ఎన్డీఏ మీద ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ముస్లింలకు అండగా ఉండి పోరాడే తత్వం ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేసినా కనిగిరి మొదటి 10 స్థానాల్లో ఉన్నామని అలాగే మెజారిటీలో కూడా టాప్ 10లో ఉండేలా



బూత్ స్థాయిలో కష్టపడాలని అన్నారు. ఎవరి గ్రామాల్లో వారు ఇంటింటా తిరిగి టీడీపీ విజయానికి కష్టపడాలని కోరారు. చంద్రబాబు సీఎం, ఎంపీగా మాగుంట, ఎమ్మెల్యేగా తాను విజయం సాధించడం ఖాయం అన్నారు. తన కుమార్తె ఊహాశ్రీ నామినేషన్ రోజు మాట్లాడిన మాటలకు కన్నీళ్లు వచ్చాయని అయితే కుటుంబం కంటే కనిగిరి ప్రజలకే నాన్న అవసరం ఉందని గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కనిగిరిలో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉన్నా మంచి మనసుతో అర్థం చేసుకునే కుటుంబ సభ్యులు దొరకడం తన అదృష్టం అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, బేరి పుల్లారెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, వివిఆర్ మనోహరరావు, యడవల్లి శ్రీనివాసులు రెడ్డి, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, షేక్ సంధాని, గుడిపాటి ఖాదర్, కాసుల శ్రీరాములు, అచ్చాల రవి, కోటా సురేష్, అహ్మద్, కరణం అరుణ, వాజిదా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా నన్ను ఆదరించండి





**రామభద్రపురం, లక్కవరం, దోశకాయలపాడు ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి లక్ష్మి**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామభద్రపురం, దోసకాయలపాడు, తోట వెంకన్నపాలెం లక్కవరం గ్రామాల్లో దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామభద్రపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గజమా లతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్యం వచ్చిన తర్వాత మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కలిగిస్తుంది. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది. వికలాం గులకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వడం జరుగు తుంది. అలాగే వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి రైతుకు రూ.20 వేలు సంవత్సరానికి ఇంట్లో ఉన్న పిల్లలకు రూ.15వేలు సంవత్సరానికి ఇవ్వడం జరుగుతుంది, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ అభివృద్ధి పాటు పడుతుంది. అవినీతి ప్రభుత్వాన్ని దింపి ప్రజా ప్రభుత్వాన్ని అభివృద్ధి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మీరందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు. మీ చెల్లిగా మీ కూతురుగా మీఇంటి ఆడబిడ్డగా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా మనం అభివృద్ధి చెందుతామని ఆమె అన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి పార్టీ ఇన్చార్జి గుమ్మడి సాయి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, వి.సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, షేక్ అన్వర్, షేక్ బేరి, కృష్ణా రెడ్డీ, పిచ్చి రెడ్డీ, డానీ, డాక్టర్ చిన్నా, షేక్ కరిముల్లా, ముళ్ల వై.చౌడ రెడ్డి, పాలెం అంజి రెడ్డీ, పుట్టా నరసింహారావు, పాశం సూరిబాబు, వెలుగు సుబ్బారావు, కనిశెట్టి రామ లక్ష్మయ్య, జాస్తి గిరిబాబు, గూడ పుల్లా రెడ్డి, బద్దుల శ్రీను, బి.కార్తిక్, వై.కాశి రెడ్డి, వై.అంజి రెడ్డీ, కైపు వెంకట రమణారెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, కైపు రామ కోటి రెడ్డీ, గంటా శ్రీనాథ్, గంటా రామకృష్ణ, హనుమారెడ్డి, పేరిరెడ్డీ, మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఆవుల ఆది నారాయణ, జన సేన నాయకులు గంగుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి పార్లమెంట్ అభ్యర్థి మాగుం శ్రీనివాసులురెడ్డి నేడు పర్యటన వివరాలను కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు వెంగముక్కపాలెం గ్రామంలో శ్రీ ఇలవల లింగారెడ్డి ఇంటి వద్ద కార్యకర్తలతో జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. 10 గంటలకు హౌసింగ్ బోర్డు కాలనీలో గొర్రెపాటి అర్జున్ ఇంటి వద్ద కార్యకర్తలతో జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. 12 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో ఆష్టోనా ఫంక్షన్ హాలులో న్యాయవాదులతో జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు ఒంగోలులో సి.ఆర్.పి. క్వార్టర్స్‌లోని దర్గా సెంటర్ వద్ద అన్నవరప్పాడు రైల్వే గుడిసెవాసుల అసోసియేషన్ సభ్యులతో జరుగు సమావేశంలో పాల్గొంటారు. 9 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

## అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలి

**- ఎన్నికల ప్రచారంలో ముస్లిం మైనారిటీ పెద్దలు**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2, 3 బ్లాక్‌లో పట్టణానికి చెందిన పట్టణ మైనార్టీ పెద్దలు ముస్లిం మైనార్టీలు ప్రతి గడపగడపకు మమేకమవుతూ మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న రాంబాబుకి, ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు రాజీనామా చేసిన వాలంటీర్లందరూ పాల్గొన్నట్లు రఫీ తెలిపారు.



## వైకాపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెలుగొండ



పొదిలి ,మేజర్ న్యూస్ : వైకాపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన తాళ్లపల్లి వెలుగొండయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వెలుగొండయ్య శనివారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట టి తిరుపతయ్య ,వెంకటేశ్వర్లు, వెలుగోలు కాశి ,కే సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఒక్క అవకాశం ఇవ్వండి

పొదిలి మేజర్ న్యూస్ : అభివృద్ధి చేసే నాయకులకు ఒక అవకాశం ఇవ్వాలని కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మీ, మరదలు రమణలు కోరారు. శనివారం స్థానిక విశ్వనాథపురం లోని నిర్మలా కాన్వెంట్ వీధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి సమీప బంధువు బెజవాడ సురేష్ రెడ్డి, రాంబుపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ , మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దుస్ , జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల , మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహర్ ఉన్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ అమలు కోసం జగనన్నను మళ్లీ సిఎం చేయాలి

### - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివపసాద్ రెడ్డి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి కంచుకోటగా మారిన తాళ్లూరు మండలం రానున్న ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని రమణలవారిపాలెం మాధవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీసీ, ఎస్సీ,





ఎస్టీలకు అండగా జగనన్న ప్రభుత్యం అని అన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ సెంటర్ లను నిర్మిచుకొని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ను ఇంటి ముందుకే తీసుకొచ్చి, సంక్షేమంను వాలంటీయర్ వ్యవస్థ ద్వారా నేరుగా మీ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. అలాంటి సంక్షేమం అందిస్తున్న జగనన్న పాలన కొనసాగాలంటే మరలా మనమందరం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమంకు సహాకరించాలని అన్నారు. తాళ్లూరు మండల జడ్పిటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి, కన్వీనర్ తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే, పోశం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్తా కార్యదర్శి ఐ.వి.సుబ్బారెడ్డి, సొసైటి అధ్యక్షులు యాడిక యలమందా రెడ్డి, జయరామి రెడ్డి, మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పూనూరి దేవదానం, బి.నాగ మల్లేశ్వర రెడ్డీ, జక్కుల రామకృష్ణ, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జుల యోగి రెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి రెడ్డి, వై.మధు, గొపూ శ్రీనివాస్ రెడ్డి, కోట వెంకట రామిరెడ్డి, నుసుం సుబ్బా రెడ్డి, సర్పంచ్ టి.రేణుక, తూము పెద్దిరెడ్డి, కోట పెద్ది రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతో రామరాజ్యం ప్రజాసంక్షేమపాలన

### - రోడ్డుషోలో టిడిపి అభ్యర్థులు మాగుంట, ఉగ్ర







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతో రామరాజ్యం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమ పాలన సాధ్యమని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో రోడ్డుషో నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెరువుకట్ట వద్ద మాగుంట, ఉగ్రలకు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక బస్టాండు కూడలివద్ద జరిగిన ప్రచారసభలో మాగుంట, ఉగ్ర, పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి దోపిడీ సైకోపాలన వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి రాష్ట్రంలో అభివృద్ధి ప్రజాసంక్షేమ పాలన అందించడానికి మీరందరూ అభిమానంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులమైన మమ్మల్ని ఆశీర్వదించి సైకిల్ గుర్తుమీద ఓటువేసి భారీఆధిక్యంతో గెలిపించాలని కనిగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని అందుకోసం ట్రిపుల్ ఐటి నిర్మాణం, ఇంటింటికి కుళాయి పథకం, వెలుగొండ నీరు, రైల్వేలైన్, నిమ్జ్ సాధిస్తామని అంతేకాకుండా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వైసిపి రక్షసపాలన నుండి తెలుగుదేశం రామరాజ్యపాలనకు ప్రజలు సహకరించి తెలుగుదేశంను గెలిపించి టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు సైకిల్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని అన్నారు. అనంతరం మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాగుంట, ఉగ్ర, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల గురవయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, జనసేన అధ్యక్షుడు జె.రాజా, సర్పంచులు కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, శ్రీరాం పద్మావతి, కోడూరు కొండయ్య, ఉపసర్పంచ్ పి.నరసయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట చిన్నా, నాయకులు మన్నేపల్లి రవికుమార్, మన్నేపల్లి సురేష్, టి.కిరణ్ కుమార్, బత్తుల వెంకటాద్రి, వెంకటరామయ్య, బండారు మల్లికార్జున, యం.రవి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంచి నీటి ఫ్రీజ్‌ను బహుకరించిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని అంకాలమ్మ వీధిలో యూనిక్ అకాడమీ విద్యార్థుల సౌకార్యర్థం మంచి నీటి ఫ్రిజ్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు నవోదయ కాంపిటేషన్ పోటీ పరీక్షకు మారుమూల ప్రాంతంలో ఈ అకాడమీ స్థాపించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, అవుల నారాయణ, నర్సింగు సాంబయ్య, బండ్ల ఠాగూర్, పుష్పాల రామ్మూర్తి, కటికం భాను, జంతిక శ్రీను, నక్క తిరుపతయ్య, మాలకొండయ్య, అఫ్రిద్, దీపు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి బ్రహ్మ రథం పడుతున్న ప్రజలు

### - ఈదరలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

### - మాగుంట, లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరికలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని ఒంగోలు టిడిపి యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి అన్నారు. ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి దర్శి శాసనసభ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు మాగుంట రాఘవ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో కృష్టిపాటి అంజి రెడ్డి, అడపాల రవ్వరం బ్రదర్స్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఈదర గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపిని వీడి 15 కుటుంబాలు వైకాపాలో చేరిక

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని 15 కుటుంబాలు టిడిపిని వీడి వైకాపాలో చేరారు. మండలం మారెళ్ల గ్రామానికి చెందిన టి.డి.పికి చెందిన 15 కుటుంబాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆహ్వానించారు. ఆ గ్రామానికి చెందిన వెమూరి పెద్ద కోటేశ్వరరావు, వేమూరి చిన్న కోటేశ్వరరావు, వేమూరి బాబు, వేమూరి పిల్లపు, జీర్రా సమాసన్, జీర్ర అబ్రహాం, జీర్ర కృపాకర్, వేమూరి ప్రసాద్, వేమూరి సుజాత, వేమూరి నాగేశ్వరరావు, వేమూరి విక్రమ్, వేమూరి రాజు, వేమూరి చిన్న నాగేశ్వరరావు, జీర్ర శేషయ్య, గుంటూరు ఏసుబాబు వైకాపాలో చేరారు. వారిని శివ ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



## బిఎన్ సమక్షంలో 30 కుటుంబాలు చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్



కుమార్ నివాసంలో వారి సమక్షంలో చీమకుర్తి మండలం ఇలాపావులూరు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీసీ నుండి టీడీపీలోకి చేరారు. వారికి టిడిపి కండువా వేసి బి.ఎన్.విజయ్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేనెటి శిరీష మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల సెక్రటరీ వేల్పుల శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ మనీమేల అంజయ్య, మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు
- సముద్ర తీరంలో సైకత శిల్పం, సెల్ఫీలతో పర్యాటకుల సందడి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో అర్హులందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగం, దాని ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం కొత్తపట్నం మండలంలోని పల్లెపాలెం బీచ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని కలెక్టర్ చెప్పారు. అందుకే జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాల (స్వీప్) నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కూడా ఎన్నికల సంఘం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకుం టామని స్థానికుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాధాన్యత వివరించేలా బీచ్‌లో ఏర్పాటు చేసిన సైకత శిల్పం, సెల్ఫీ పాయింట్ స్థానికులను, పర్యాటకులను ఆకట్టుకుంది. సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటో దిగి త్రివర్ణ పతాక రంగులను పోలిన బెలూన్లను గాలిలోకి ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్లు బి.రవి, జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్ర శేఖర రెడ్డి, ఆర్.డి.ఓ, ఒంగోలు రిటర్నింగ్ ఆఫీసర్ జి.వి. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమిదే విజయం: మాజీ శాసనమండలి చైర్మన్





కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో అన్ని సర్వేలు ఎన్డీఏ కూటమిదే విజయం అని చెప్పాయని మాజీ శాసనమండలి చైర్మన్ హాజి షరీఫ్ అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండులో శనివారం ముస్లిం మైనారిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఇంకా 20 రోజులే ఎన్నికల పోలింగ్ గడువు ఉందని ఓటర్‌ను పోలింగ్ బూత్ వరకు తీసుకువస్తే చాలని చెప్పారు .సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2014-18 వరకు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నామని నూటికి నూరు 4 శాతం రిజర్వేషన్ అమలు చేశామని ఈ విషయం కళ్ళు లేని కబోదులు వైసీపీ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన తరువాత ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చంద్రబాబు కట్టుబడి ఉన్నాడని తెలిపారు. ప్రతిపక్ష ఓట్లను చీల్చకుండా ఉండడానికి ఎన్డీఏను కలసిందన్నారు. 10 సంవసత్సరాలు వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని, తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడానికి మాత్రమే పొత్తు పెట్టుకున్నామని తెలిపారు. మోడీ, జగన్ మధ్య సంబంధం తండ్రీ, కొడుకుల మధ్య ఉన్న సంబంధం ఆ సమయంలో ఎన్‌సిఏకు జగన్ మద్దతు ఇచ్చారని చెప్పారు. ముస్లింలను ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అని వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని అన్నారు. ముస్లింలకు అభిమానంగా తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదే అభిమానంతో ఉగ్రనరసింహారెడ్డిని, మాగుంట శ్రీనివాసులురెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఒక కన్ను ముస్లిం అయితే, మరో కన్ను హిందువు అని చెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక్క ఛాన్స్ అని గద్దెనెక్కి ఆ ఒక్క చాన్స్ తోనే గద్దె దిగి పోతున్న ప్రభుత్వం వైసీపీఅని తెలిపారు. కేసులు మీద కేసులు పెట్టిన కూడా ప్రజల కోసం, పేద వారి భవిష్యత్తు కోసం, రాష్ట్ర భవిత కోసం పోరాడుతున్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. మంచి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబును గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా ఉన్నాను అంటే, మండలి చైర్మన్‌గా ఉన్నాను అంటే ఒక్క ముస్లిం ను కాబట్టే చంద్రబాబు చేశాడని తెలిపారు. 4 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తానని చంద్రబాబు మాట్లాడిన వీడియోను చూపించారు. ఈ సందర్భంగా పామూరు నుంచి 18.ముస్లిం మైనారిటీ కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ ఫిరోజ్, రోషన్ సంధాని, షేక్ షరీఫ్, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, రిజ్వాన్, ఆర్ఆర్ రఫీ, షేక్ నాయబ్ రసూల్, మొబీనా మౌలాలి,షేక్ ఖాజారంతుల్లా, రుసుం షాను, మహబూబ్ బాషా తదితరులు ఉన్నారు.

# ప్రజలకు అండగా నిలబడే నాయకుడిని గెలిపించండి





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు కేంద్రం అలాగే గారపెంట గిరిజన గూడెంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన సతీమణి భాగ్యసీమ చౌదరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుండి తాటిపర్తి ఆయన సతీమణి సీమ చౌదరి చేపట్టిన ప్రచారంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన చంద్రశేఖర్ ఆయన సతీమణికి మహిళలు ప్రజలు స్వాగతం పలికారు.వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు.పలు చోట్ల సీమ చౌదరిని తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. వీధి వీధినా పూల మాలలు, శాలువాలు వేస్తూ పూల వర్షం మధ్య చంద్రశేఖర్‌ను ఆయన సతీమణికి ప్రజానీకం స్వాగతం పలుకుతున్నారు. టపాసులు కాలుస్తూ పెద్ద సంఖ్యలో మహిళలు ప్రచారంలో సందడి చేశారు. చిన్నారులు అవ్వ తాత యువకులతో ముచ్చటిస్తూ, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రచారంలో భాగంగా తాటిపర్తి ఆయన సతీమణి మాట్లాడుతూ ఏపీలో ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందాలి అంటే కచ్చితంగా రాష్ట్రంలో మళ్ళీ జగనన్నని ముఖ్యమంత్రి చెయ్యాలని అన్నారు. వచ్చే ఐదేళ్లలో కుటుంబంలోని ప్రతి ఒక్కరి భవిష్యత్తును నిర్ణయించేవి ఈ ఎన్నికలని వారు వెల్లడించారు. ఎక్కడా వివక్ష, లంచాలు లేకుండా అర్హులకు లబ్ధిని చేకూర్చేలా సీఎం జగన్ పాలన సాగిందన్నారు. జూన్ 4 తర్వాత సీఎంగా జగనన్న ఎమ్మెల్యేగా తన భర్త ఎంపీగా చెవిరెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని ఆమే దిమా వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల తరుపున నిబడి ప్రజల అవసరాలు సమస్యలు తీర్చగలిగే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి సీఎం జగన్‌కు మద్దతు తెలుపుతూ వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిని భారీ మెజార్టీలతో గెలిపించాలని సీమ చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో యర్రగొండపాలెం వైఎస్సార్సీపీ నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థులను గెలిపించండి: అన్నా రాంబాబు







తర్లుపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గం లోని తర్లపాడు మండలంలోని మిట్టమీద పల్లె, కారు మానుపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో శనివారం మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నాకు పోటీ చేసే అవకాశం వచ్చిందని, నేను ముఖ్యమంత్రితో ఆరోగ్యం సరిగా లేదని చెప్పినప్పటికీ లేదన్నా నీలాంటి మంచి వ్యక్తి తప్పనిసరిగా పోటీ చేయాలని, నీ సేవలు ప్రజలకు అందించాలని తెలపటంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారము మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరుగుతుందని, నేను రాజకీయంగా ఏదో లబ్ధి పొందామని, వ్యాపారాలు చేసుకోవాలని కానీ నేను పోటీ చేయడం లేదని, మీ ఆస్తులు, కబ్జాలకు గురి కాకుండా చూసుకునే బాధ్యత నాదని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా, కుల మతాలకు అతీతంగా అర్హత కలిగినటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటం జరిగిందని, అంతేకాకుండా ముఖ్యమంత్రి చెప్పింది చేస్తాం అనే ఉద్దేశంతో శనివారము వైకాపా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోలో చెప్పింది నెరవేర్చగలిగినటువంటి హామీలను, గతంలో ఇచ్చిన హామీలకు కొంతమేరకు పెంచుతూ, కొన్ని కొత్త హామీలను కూడా మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, కావున ప్రతి ఒక్కరూ ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి నన్ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఈ గ్రామాల ప్రజలు చూపించినటువంటి ప్రేమ అభిమానాలను నేను ఎన్నటికీ మరిచిపోనని తెలిపారు. ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే, ప్రస్తుతం కొనసాగుతున్నటు వంటి సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందా లంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రామంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో గడపగడప తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సురెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జడ్పిటిసి వెన్నె ఇందిరా హనుమారెడ్డి, మండల కన్వీనర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార యత్నం

## - కేసు నమోదు చేసిన పోలీసులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుడు పాలెం పంచాయతీ పరిధిలోని తమ్మలూరు గ్రామంలో మైనర్ బాలికపై ఆ గ్రామానికి చెందిన యువకుడు అత్యాచారం చేయటానికి ప్రయత్నం చేశాడు. ఆ గ్రామనికి చెందిన బ్రాహ్మయ్య అనే యువకుడు అత్యాచారము చేయటానికి ప్రయత్నం చేశాడు. ఆబాలిక తండి ఇచ్చిన పిర్యాదు మేరకు పోక్స్ కేసు నమోదు చేశారు ముండ్లమూరు ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో శిరీషా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గురువారెడ్డిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో సంతనూతల పాడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి తేనెటి కృష్ణ ప్రసాద్ భార్య తేనెటి శిరీష



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, యూనిట్ ఇంచార్జి కూకట్ల శరత్, సుబ్బారెడ్డి, మెండం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ కాలనీ ఎన్నికల ప్రచారంలో దుర్గా కుమారి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఎస్సీ బీసీ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారంను మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ బీసీ కాలనీ ప్రతి ఇంటింటికి తిరిగి వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే



అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# అరటి పండ్ల దుకాణాలపై దాడులు

చీరాల, మేజర్ న్యూస్: ఫుడ్ సేఫ్టీ అధికారి అరటి పండ్ల దుకాణాలపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్ సమీపంలో ఉన్న పండ్ల అరటి ప పండ్ల దుకాణాలపై అధికారి ప్రభాకర్‌రావు శనివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అరటి పండ్లు త్వరగా పండటానికి కెమికల్స్



వాడుతున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామని అధికారి తెలిపారు. అనుమాన ఉన్న అరటి పండ్లను నమూనా నిమిత్తం సేకరించి, పరిశోధనా కేంద్రానికి పంపామని, నిర్ధేశిత పత్రాలు వచ్చిన తరువాత శాఖపరమైన చర్యలుంటాయని అధికారి ప్రభాకర్‌రావు పండ్ల దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు.

# 45 కుటుంబాలు వైసీపీలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరామ పురం నుండి ఎస్సీ మాదిగ పల్లెకి చెందిన 10 కుటుంబాలు అనపర్తి బ్రహ్మయ్య, అనుపర్తి మోషే, యారజని యేసుబాబు, తేళ్ళ ఎలీషా, ముప్పవరపు పేరయ్య, అనుపర్తి ఆదెయ్య, యారజని చిన్నదేవదాసు, తెలుగుదేశం పార్టీ నుండి వైస్సార్ పార్టీలో చేరారు. తాళ్లూరు నుండి మేడగం చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు సంగు నాగార్జున రెడ్డి, యరం రాజశేఖర్ రెడ్డి, కాటం వెంకట రెడ్డి, చెరుకుపల్లి నరసింహ, తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీ పార్టీలోకి చేరారు. రాజానగరం నుంచి మాజీ ఎంపీటీసీ కి.శే. మారం వెంకట సుబ్బారెడ్డి కుటుంబా సభ్యులు మారం నాగిరెడ్డి, మారం నాగార్జున రెడ్డి వారి వర్గీయలు తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీ పార్టీలోకి చేరడం జరిగింది. రాజానగరంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మూడు గ్రామాలకి చెందిన తెలుగుదేశం పార్టీ 45 కుటుంబాలు నాయకులు వైస్సార్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు.

# ఇండియాని పాలించబోయేది ఇండియా కూటమే

## నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పుల రాజు

కందుకూరు,మేజర్‌న్యూస్ : మే 13న జరగనున్న పార్లమెంటరీ అసెంబ్లీ ఎలక్షన్లలో మతతత్వ పార్టీ అయినా బిజెపి కూటమిని గద్దెదించాలని నెల్లూరు పార్లమెంటరీ ఎంపీ కాంగ్రెస్‌అభ్యర్థి కొప్పుల రాజు తెలిపారు. పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ వద్ద నుండి విక్కిరాల పేట రోడ్డు వరకు రోడ్ షో నిర్వహించారు అనంతరం పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునకు శంకుస్థాపన చేశారు. బహిరంగ సభలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు నుండి కాంగ్రెస్ పార్టీ కీ అద్భుతమైన ఆదరణ లభిస్తుందని, పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ శాయాశక్తుల కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తెలుగుదేశం వైసిపి ఈ పదేళ్లలో వనరుల దోపిడీ చేశారు తప్ప, రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు తెలియజేశారు. విభజన హామీలు ప్రత్యేక హోదా గురించి కల్లబొల్లి కబుర్లు చెప్పి బిజెపికి రెండు పార్టీలు తొత్తులుగా పనిచేసేయని రాజుగారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో రాగానే మొదటి సంతకం ప్రత్యేక హోదా ఫైల్ పై జరుగుతుందని రాహుల్ గాంధీ తీర్మానం చేశారని, తెలిపారు.దేశంలో మోదీ సంపదంత సంపన్నులకే దోచిపెడుతున్నా రని



,మతవిద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి లేదని అన్నారు.ఈ పదేళ్లలో దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కాగా బిజెపిని సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని కొప్పుల రాజుగారు తెలియజేశారు. విలువ లేని రాజకీయం వైఎస్ఆర్సిపి టిడిపి చేస్తున్నారని, ధనవంతులకి,కాంట్రాక్టర్లకే సీట్లు ఇచ్చి కష్టపడిన కార్యకర్తలను గాలికి వదిలేసారని, అంతేగాక అంతేకాక ఎలక్షన్ వ్యవస్థను ధన ప్రవాహం చేస్తున్నారని కందుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ తెలియజేశారు. దేశ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు అప్రమత్తమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సిపిఎం నాయకులు సయ్యద్ గౌస్ బాషాతెలిపారు ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సంజయ్ కుమార్, సుధీర్ , బి. శోభన్ బాబు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతనబోయిన నరేష్ నెల్లూరు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సిహెచ్ నరేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు పొట్లూరు రవి ఏలూరు నాగర్జున రవిచంద్ర రాజు శ్రీనివాస్ రాజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీపతి ప్రకాశం సతీష్ లు పాల్గొన్నారు.

# గుడి కమిటీ సభ్యులతో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు శ్రీఅభయాంజనేయ స్వామి గుడి కమిటీ సభ్యుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి గుడి వద్ద శనివారం కమిటీ సభ్యులు ఏర్పాటు



చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భం గా కరణం వెంకటేష్‌బాబు కమిటీ సభ్యులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి, ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బిట్రా శ్రీనివాస రావు, బండారు శివపార్వతి, దామర్ల శ్రీకృష్ణ, దేవరపల్లి కుమార్‌బాబు, గుద్దంటి సుధాకర్, పాలపర్తి నాగేశ్వరరావు, మండిపూడి నాగేశ్వరరావు, మేడ వెంకటరావు, షేక్ మస్తాన్, ఆకురాతి ఆదినారాయణ, ఇంజమూరి శ్రీనివాసరావు, చెక్క చందు, మాచర్ల ఆంజనేయులు, దేవరపల్లి రమేష్ తదితర వైసీపీ నాయకులు, కమిటీ సభ్యులున్నారు.

# ఆమంచికి పెరుగుతున్న ఆధరణ

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు నియోజకవర్గంలో నాయకుల ఆధరణతో బలపడుతున్నారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో శనివరం గోలి వెంకటరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 120 ముస్లీం కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆమంచి కృష్ణమోహన్ వారందరికి పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫతే అహమద్, సయ్యద్ మస్తాన్, సయ్యద్ మహబూబ్, సయ్యద్, ఇస్మాయిల్, షేక్ మస్తాన్, సయ్యద్ సుభాని తదితర ముస్లీం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆమంచి నామినేషన్ ఆమోదం

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోమన్ నామినేషన్‌ను ఆమోదించినట్లు ఆర్వో సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్వో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్వో సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఫిర్యాదులు చెల్లుబాటు కానందున ఆమంచి నామినేషన్‌ను శనివారం ఉదయం స్క్రూటిని చేశామని ఆమోదించామని తెలిపారు. ఈ నెల 18వ తేది నుంచి జరిగిన నామినేషన్ దాఖలులో మొత్తం 39 నామినేషన్ పేపర్లు రాగా అందులో డమ్మీ



సెట్లు పోను 23 మంది అభ్యర్థుల నామినేషన్‌లను స్క్రూటినీ చేసి, అందులో 17 మంది అభ్యర్థుల నామినేషన్‌లను ఆమోదించినట్లు ఆర్వో సూర్యనారాయణరెడ్డి విలేకర్లకు స్పష్టత ఇచ్చారు.

# కరణం వెంకటేష్‌ను కల్సిన బ్రహ్మయ్య

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును స్టేట్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య కలుసు కున్నాడు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో శనివారం



ఉసురుపాటి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పలువురు సీనియర్ నాయకులు కరణం వెంకటేష్‌బాబును కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేసి, పూలమాల వేసి మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఉసురుపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ కరణం వెంకటేష్ బాబు విజయానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

# సామజిక న్యాయం టిడిపితోనే

దర్శి, మేజర్‌న్యూస్: సామజిక న్యాయం టిడిపితోనే సాధ్యం అని, బడుగు బలహీన వర్గాల, ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని దర్శి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పాపిరెడ్డి పాలెం, సంగం గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ జగన్ చెల్లెలు షర్మిల, సునీతకు న్యాయం చేయని జగన్ రాష్ట్రంలో మహిళకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. అభి మానించండి, ఆశీర్వదించండి, దీవించండి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను నాతో పాటు పెద్దలు మాగుంటి శ్రీనివాసరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.